వాయిస్ ఆఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
VOICE OF PRAJALU
తెలుగు దినపత్రిక
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
గురువారం, ఫిబ్రవరి 19, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## జైలు నుంచి విడుదలైన 'ఐబొమ్మ' రవి



తెలుగు సినిమా పైరసీకి కేంద్రంగా మారిన 'ఐబొమ్మ' వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమంది రవి నేడు చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యాడు. పైరసీ కేసులో అరెస్టయిన రవికి తెలంగాణ హైకోర్టు మంగళవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయడం తెలిసిందే. తెలుగు సినిమాలను పైరసీ చేస్తూ వెబ్‌సైట్‌లో అక్రమంగా అప్‌లోడ్ చేస్తున్నారన్న ఆరోపణలపై సైబర్ క్రైమ్ పోలీసులు మూడు నెలల క్రితం, గత నవంబరులో రవిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. విదేశాల నుంచి వెబ్‌సైట్‌ను నడుపుతూ, బెట్టింగ్ యాప్‌ల ద్వారా కోట్ల రూపాయలు ఆర్జించినట్లు దర్యాప్తులో పోలీసులు గుర్తించారు. ఈ పైరసీ వల్ల తెలుగు చిత్ర పరిశ్రమకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లినట్లు ఫిర్యాదులు అందాయి. అరెస్ట్ తర్వాత రవి పలుమార్లు బెయిల్ కోసం ప్రయత్నించినా ఫలితం లభించలేదు. చివరకు హైకోర్టును ఆశ్రయించగా, జస్టిస్ కె. సుజాన నేతృత్వంలోని ధర్మాసనం ఆయన పిటిషన్‌పై విచారణ చేపట్టింది.



## ధరణి లావాదేవీలపై కఠిన చర్యలు తప్పవు: మంత్రి పొంగులేటి

**ప్రభుత్వ సొమ్ము దోపిడీపై ఉన్నతస్థాయి విచారణలో సంచలన విషయాలు**

**పోర్టల్ లోపాలను దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యల హెచ్చరిక**

**లాగిన్‌ల తొలగింపు, కోడ్ ఆడిట్ లేమిపై ఆగ్రహం**

**భూముల రక్షణలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం**

**ఫోరెన్సిక్ ఆడిట్‌ను విస్తరించాలని ఆదేశం**

హైదరాబాద్: ప్రజల ఆస్తులను కాపాడేందుకు ఏర్పాటు చేసిన ప్రభుత్వ వ్యవస్థలను గత పాలనలో కొందరు స్వార్థ ప్రయోజనాలకు వినియోగించుకున్నారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జీలకు సంబంధించిన చలాన్ల కుంభకోణంపై నిర్వహించిన ఉన్నతస్థాయి విచారణలో అనేక కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్టు తెలిపారు. ధరణి పోర్టల్‌లోని లోపాలను ఆసరాగా చేసుకుని ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించిన వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ చర్యలు తప్పవని

(మిగతా 2వ పేజీలో)

# హరిత దిశగా హైదరాబాద్‌కు నెట్ జీరో లక్ష్యం

**పర్యావరణ పరిరక్షణకు హరిత ఇంధనంపై దృష్టి**

**2034 నాటికి కార్బన్ ఉద్గారాల తగ్గింపే లక్ష్యం**

**'క్యూర్, ప్యూర్, రేర్' జోన్లుగా రాష్ట్ర అభివృద్ధి వ్యూహం**

**ఎలక్ట్రిక్ వాహనాలు, గ్రీన్ ట్రాన్స్‌పోర్ట్‌కు ప్రోత్సాహం**

**హరిత శక్తితో తయారీ రంగాన్ని విస్తరించనున్న ప్రభుత్వం**

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం**




హైదరాబాద్: తెలంగాణను సమగ్ర అభివృద్ధితో దేశానికి ఆదర్శంగా నిలపాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ మార్పులు తీవ్ర సవాల్‌గా మారుతున్న నేపథ్యంలో హరిత ఇంధన వినియోగాన్ని విస్తరించడం అత్యంత అవసరమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి విధానాల్లో పర్యావరణ సంరక్షణను కేంద్రీకృత అంశంగా తీసుకుంటున్నామని తెలిపారు. మహారాష్ట్ర ప్రభుత్వం ముంబైలో నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో పాల్గొని మాట్లాడిన సీఎం పట్టణాల అభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలపై తెలంగాణ దృక్కోణాన్ని వివరించారు. సంప్రదాయ ఇంధన వనరులపై ఆధారాన్ని తగ్గిస్తూ సౌరశక్తి, ఇతర హరిత ఇంధన వనరుల వినియోగాన్ని పెంచడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. 2034 నాటికి హైదరాబాద్‌ను నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దే దిశగా కార్యాచరణ కొనసాగుతోందని వెల్లడించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి నగరంగా హైదరాబాద్ నిలిచే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధి కోసం తెలంగాణను కోర్ అర్బన్

(మిగతా 2వ పేజీలో)



## క్యాతన్‌పల్లి అల్లర్ల కేసులో బాల్క సుమన్ అరెస్ట్

**మున్సిపల్ చైర్మన్ ఎన్నికల వేళ ఉద్రిక్త పరిస్థితులు**

**మాజీ ఎమ్మెల్యేకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్**

**వైద్య పరీక్షల అనంతరం ఆదిలాబాద్ జైలుకు తరలింపు**

**కేసులో 19 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**అరెస్ట్‌పై బీఆర్ఎస్ నేతల తీవ్ర ఆక్షేపణలు**

**జిల్లా బంద్‌కు పిలుపునిచ్చిన పార్టీ నాయకత్వం**

హైదరాబాద్: మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మునిసిపల్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న అల్లర్ల కేసులో చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. సుమన్‌ను అదుపులోకి తీసుకునేందుకు ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు, అక్కడికి చేరుకున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల నిరసనల మధ్య అరెస్ట్ ప్రక్రియ చేపట్టడంతో ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆందోళనకారులను చెదరగొడుతూ పోలీసులు ఇంటిలోకి ప్రవేశించి సుమన్‌ను అదుపులోకి తీసుకుని

(మిగతా 2వ పేజీలో)

## విద్యఆరోగ్య రంగాల అభివృద్ధికి భారీ కేటాయింపులు

**ప్రీ బడ్జెట్ సమావేశాల్లో సంక్షేమ శాఖలపై సమగ్ర సమీక్ష**

**హాస్టల్ భవనాల మరమ్మతులను పూర్తి చేయాలని ఆదేశం**

**గురుకులాలు, వసతి గృహాల బిల్లుల క్లియరెన్స్‌కు వేగం**

**సోలార్ విద్యుత్ ఏర్పాటుపై ప్రత్యేక చర్యలకు సూచనలు**

**పంట మార్పిడి, నిల్వ సామర్థ్యంపై మంత్రుల చర్చ**

**బీసీల ఉపాధి, మహిళల ప్రయాణ సౌకర్యాలపై దృష్టి**



హైదరాబాద్: రాష్ట్రంలో విద్య, ఆరోగ్య రంగాలను అత్యున్నత ప్రాధాన్యంతో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ రెండు కీలక రంగాల పురోగతికి అవసరమైనంత నిధులు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. బుధవారం సచివాలయంలో సంక్షేమ శాఖలు, రోడ్డు రవాణా, నీటిపారుదల, సివిల్ సప్లయిస్, రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫీ శాఖలకు సంబంధించిన ప్రీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించగా, పలువురు

(మిగతా 2వ పేజీలో)



## దామగుండం అటవీ భూముల బదలాయింపుపై పిల్ విచారణ

**తొలగించిన చెట్లు, నాటిన మొక్కల వివరాలు సమర్పించాలని ఆదేశం**

**9 లక్షల మొక్కలు నాటామని ప్రభుత్వ వాదన**

**గణాంకాలతో వాస్తవ పరిస్థితి తెలియజేయాలని ధర్మాసనం స్పష్టం**

**తదుపరి విచారణ ఏప్రిల్ 2కు వాయిదా**

హైదరాబాద్: వికారాబాద్ జిల్లా దామగుండంలో ప్రతిపాదిత ఫ్రీక్వెన్సీ రాడార్ స్టేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించి పర్యావరణ అంశాలపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రాజెక్ట్ కోసం ఎన్ని చెట్లను తొలగించారో, వాటికి బదులుగా ఎన్ని మొక్కలను నాటారో పూర్తి వివరాలను సమర్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ధర్మాసనం ఆదేశించింది. ప్రభుత్వ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ

(మిగతా 2వ పేజీలో)

## భారత్-ఈయూ ఎఫ్‌టీఏతో సంబంధాలకు నూతన దిశ

**ద్వైపాక్షిక భాగస్వామ్యానికి స్వర్ణ అధ్యాయం ప్రారంభమని మోదీ వ్యాఖ్య**

**యూరోప్ దేశాధినేతలతో ప్రధాని వరుస భేటీలు**

**వాణిజ్యం, పెట్టుబడులు, టెక్నాలజీ రంగాల్లో సహకారంపై చర్చ**

**స్పెయిన్‌తో సాంస్కృతిక, పర్యాటక, ఏఐ భాగస్వామ్యానికి ప్రాధాన్యం**

**జనవరి 27న కుదిరిన ఎఫ్‌టీఏకు వ్యూహాత్మక ప్రాధాన్యం**

**ఇరుదేశాల ప్రజలకు కొత్త అవకాశాలు అందుబాటులోకి రానున్నట్లు స్పష్టం**



న్యూఢిల్లీ: భారత్‌యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) ఇరుపక్షాల సంబంధాల్లో సువర్ణ అధ్యాయానికి నాంది పలికిందని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. ఈ ఒప్పందంతో భారత్‌ఈయూ మధ్య ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆయన పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ యూరప్‌కు చెందిన పలుదేశాల అధినేతలతో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్పెయిన్ అధ్యక్షుడు పెడ్రో సాంచెజ్, ఫిన్‌లాండ్ ప్రధాని పెటెరీ ఓర్పో, సెర్బియా అధ్యక్షుడు అలెక్సాండర్ వుకిక్, ఎస్తోనియా అధ్యక్షుడు అలార్ కరీస్, కజకిస్తాన్ ప్రధానమంత్రి ఒల్జాస్ బెక్తెనోవ్, క్రొయేషియా ప్రధానమంత్రి అంద్రెజ్ ప్లెంకోవిక్లతో ద్వైపాక్షిక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ భేటీల అనంతరం ప్రధాని 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ స్పెయిన్‌తో ఫలవంతమైన చర్చలు జరిగాయని తెలిపారు. భారత్‌స్పెయిన్ మధ్య స్నేహ సంబంధాలను మరింత

(మిగతా 2వ పేజీలో)



**మేం మళ్లీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నేతలు వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి ఉంటుంది: కేటీఆర్**

**బాల్క సుమన్ అరెస్టుపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం**

**క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకునే కుట్రలో భాగమే ఈ అరెస్ట్**

**అధికార పార్టీకి కొందరు పోలీసులు తొత్తులుగా మారారని విమర్శ**

## అన్నంలో పురుగులపై గురుకుల బాలికల ఆందోళన

**హైదరాబాద్‌శ్రీశైలం జాతీయ రహదారిపై విద్యార్థుల రాస్తారోకో**

**వారం రోజులుగా నాసిరకం భోజనం ఇస్తున్నారంటూ ఆరోపణలు**

**మెనూ పాటించడం లేదని, అన్నంలో పురుగులు వస్తున్నాయని ఫిర్యాదు**

**ప్రిన్సిపల్ బెదిరింపులపై విద్యార్థినుల ఆవేదన**

**నాణ్యమైన బియ్యం అందిస్తామని అధికారుల హామీ**

**సమస్య పరిష్కారం వరకు చర్యలు తీసుకుంటామని భరోసా**



వెల్దండ: నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో భోజన నాణ్యతపై విద్యార్థినులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ బుధవారం హైదరాబాద్‌శ్రీశైలం జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. వారం రోజులుగా సక్రమమైన ఆహారం అందడం లేదని, నిర్ణయించిన మెనూను పాటించడం లేదని వారు ఆరోపించారు. అన్నంలో పురుగులు వస్తున్నాయని పలుమార్లు ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లినా స్పందన లభించలేదని,

(మిగతా 2వ పేజీలో)



## రాజ్యసభ బరిలో సింఘ్వీ, జస్టిస్ సుదర్శన్‌రెడ్డి?

**తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాలకు షెడ్యూల్ విడుదల**

**మార్చి 16న పోలింగ్, అదే రోజు కౌంటింగ్**

**అసెంబ్లీ బలం రీత్యా రెండు సీట్లూ కాంగ్రెస్‌కే ఖాయం**

**అభ్యర్థులుగా సింఘ్వీ, జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పేర్ల పరిశీలన**

**రేసులో పలువురు సీనియర్ నేతలు, ఆశావహులు**

# ధరణి లావాదేవీలపై కఠిన చర్యలు తప్పవు: మంత్రి పొంగులేటి

స్పష్టం చేస్తూ సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. సచివాలయంలోని తన కార్యాలయంలో బుధవారం రెవెన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ల శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్‌కుమార్, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రాజీవ్‌గాంధీ హనుమంతు, చలాన్ల కుంభకోణంపై విచారణకు నియమించిన కమిటీ సభ్యులు హాజరయ్యారు. కమిటీ సమర్పించిన నివేదికను పరిశీలిస్తూ, దానిపై తీసుకోవాల్సిన చర్యల దిశగా మంత్రి అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇది కేవలం సాంకేతిక లోపం మాత్రమే కాదని, వ్యవస్థలోని లోపాలను ఉపయోగించుకుని జరిగిన వ్యవస్థీకృత అక్రమాలుగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. ధరణి పోర్టల్‌ను మానవ జోక్యంతో తప్పులు చేసే అవకాశాలు ఉండేలా రూపకల్పన చేశారని ఆయన ఆరోపించారు. భూముల లావాదేవీలకు సంబంధించిన అనుమానాస్పద సమాచారాన్ని గుర్తించకుండా ఉండేందుకు కొన్ని లాగిన్‌లను తొలగించిన అంశం విచారణలో బయటపడిందని తెలిపారు. అత్యంత రహస్యంగా ఉండాల్సిన లాగిన్ వివరాలు లేకపోవడం, కోడ్ ఆడిట్ నిర్వహించకపోవడం వంటి అంశాలను ఫోరెన్సిక్ ఆడిట్ స్పష్టంగా వెల్లడించిందని చెప్పారు. ధరణి పోర్టల్‌లో జరిగిన ప్రతి లావాదేవీపై సమగ్ర కోడ్ ఆడిట్ తక్షణమే చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే భూభారతి పోర్టల్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని రకాల భద్రతా చర్యలు, సాంకేతిక ఆడిట్లు పూర్తి చేయాలని సూచించారు. ప్రజల భూముల విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని, ధరణి పేరిట జరిగిన ప్రతి అక్రమాన్ని బయటపెట్టి బాధ్యులపై కఠిన చర్యలు



తీసుకుంటామని స్పష్టం చేశారు. సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో నిర్వహించిన ఫోరెన్సిక్ ఆడిట్ తరహాలోనే మిగిలిన జిల్లాల్లో కూడా విచారణను విస్తరించాలని మంత్రి ఆదేశించారు. భూముల లావాదేవీల్లో పారదర్శకతను పెంపొందించడంతో పాటు ప్రజల ఆస్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# హరిత దిశగా హైదరాబాద్‌కు నెట్ జీరో లక్ష్యం

రీజియన్ ఎకానమీ (క్యూర్), పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ (ప్యూర్), రూరల్ అగ్రి రీజియన్ ఎకానమీ (రేర్)గా విభజించినట్లు సీఎం వివరించారు. క్యూర్ పరిధిలో వచ్చే ఐదేళ్లలో భారీ పరిశ్రమలు తగ్గేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. ప్యూర్ ప్రాంతాన్ని ప్రధాన తయారీ కేంద్రంగా అభివృద్ధి చేసి 'చైనా+1'కు ప్రత్యామ్నాయంగా రాష్ట్రాన్ని నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ తయారీ వృద్ధి హరిత ఇంధన ఆధారంగా సాగుతుందని వెల్లడించారు. ఏ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికైనా విద్యుత్ ఉత్పత్తి కీలక ప్రమాణమని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం రోజువారీగా సగటున 16,610 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరుగుతోందని, 2034 నాటికి గరిష్ఠ డిమాండ్ 34 వేల మెగావాట్లకు చేరే అవకాశముందని తెలిపారు. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో దాదాపు పావు వంతు హరిత వనరుల నుంచే లభిస్తోందని చెప్పారు. పర్యావరణహిత రవాణా వ్యవస్థ అభివృద్ధిపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని సీఎం తెలిపారు. హైదరాబాద్‌లో క్యూర్ పరిధిలో ఎలక్ట్రిక్ వాహనాలపై పన్నులు తొలగించడంతో వాటి వినియోగం గణనీయంగా పెరిగిందన్నారు. రాష్ట్రంలో ఈవీల తయారీకి సంబంధించి పలు సంస్థలతో చర్చలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ప్రజా రవాణా వ్యవస్థను పర్యావరణహితంగా మార్చే లక్ష్యంతో రెండు లక్షలకు పైగా ఆటోలను రిట్రోఫిట్ చేయడం, 3,000కి పైగా ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తున్నామని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారులు, డేటా సెంటర్లు, పరిశ్రమలు హరిత ఇంధనాన్ని ప్రాధాన్యంగా చూస్తున్న పరిస్థితిలో తెలంగాణ కూడా అదే దిశగా ముందుకు సాగుతోందని సీఎం అన్నారు. 2047




నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంలో భాగంగా వనరుల పెరుగుదలలో హరిత ఇంధనం కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. వాతావరణ మార్పులు, మహమ్మారి ప్రభావాల నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితిని 'క్లైమేట్ ఎమర్జెన్సీ'గా పరిగణించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మూసీ నది పునరుద్ధరణ, చెరువుల సంరక్షణ, వాటర్ గ్రిడ్, సహజ వనరుల సమగ్ర నిర్వహణ వంటి చర్యలను ప్రభుత్వం అమలు చేస్తోందని సీఎం తెలిపారు. అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి, ఉత్పత్తి, వినియోగం పెంపుతో పాటు ప్రకృతి సంరక్షణకు సమాన ప్రాధాన్యం ఇవ్వడం ద్వారానే స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# విద్యఆరోగ్య రంగాల అభివృద్ధికి భారీ కేటాయింపులు



మంత్రులు శాఖల వారీగా సమీక్షల్లో పాల్గొన్నారు. ఈ సమావేశాల్లో ఉత్తమ్, కోమటిరెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్ తదితరులు పాల్గొని శాఖల పనితీరును సమీక్షించారు. ఆదాయంవ్యయం సమతుల్యతను దృష్టిలో ఉంచుకుని, స్పష్టమైన ప్రాధాన్య క్రమంతో బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు. సంక్షేమ శాఖలకు సంబంధించిన వసతి గృహాలు, గురుకులాలకు పెండింగ్ బిల్లులను త్వరితగతిన క్లియర్ చేస్తామని ఆయన తెలిపారు. విద్యార్థుల వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల భవనాల మరమ్మతులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ భవనాలపై సోలార్ పవర్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించి, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో సమావేశమై కార్యాచరణ రూపొందించాలని గురుకుల సొసైటీ అధికారులకు సూచించారు. వసతి గృహాల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న సౌకర్యాలను మరింత మెరుగుపరచేందుకు జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు తరచూ సందర్శించి తనిఖీలు నిర్వహించాలని కూడా ఆయన పేర్కొన్నారు. ఇక వ్యవసాయ అంశాలపై జరిగిన చర్చలో రాష్ట్రంలో విస్తృతంగా జరుగుతున్న వరి సాగు భవిష్యత్తులో సవాళ్లకు దారితీయొచ్చని మంత్రులు అభిప్రాయపడ్డారు. బాయిల్డ్ రైస్‌ను ఇతర రాష్ట్రాలు కొనుగోలు చేసే పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముందని సూచించారు. దీనికి పరిష్కారంగా పంట మార్పిడిపై దృష్టి సారించి, వరి స్థానంలో పామాయిల్, పప్పుధాన్యాలు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ధాన్య నిల్వ సామర్థ్యాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని సూచనలు వెలువడ్డాయి. రాబోయే బడ్జెట్‌లో బీసీల ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు, ఆర్థికంగా వారిని బలోపేతం చేసే ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టాలని ప్రతిపాదనలు వచ్చాయి. మహిళల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీలో ప్రయాణించే మహిళలకు త్వరలో మహా లక్ష్మి కార్డులు అందించనున్నట్లు సమావేశంలో వెల్లడించారు.

## మేం మళ్లీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నేతలు వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి ఉంటుంది: కేటీఆర్

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది పూర్తిగా అక్రమ అరెస్ట్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠ అని ఆయన మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని అడ్డదారుల్లో కైవసం చేసుకోవాలన్న దుర్మార్గపు ఆలోచనతోనే కాంగ్రెస్ ఈ కుట్రకు తెరలేపిందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం ఇంతటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న ఈ దుర్మార్గాలన్నింటికీ వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి వస్తుందని కేటీఆర్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తుంచుకుంటే మంచిదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ... "క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ ఉంది. అయినా సరే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ కలిసి దౌర్జన్యంగా దాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారు. ఈ కుట్రలో భాగంగానే సుమన్‌పై అక్రమ కేసులు బనాయించి, ఇవాళ దుర్మార్గంగా అరెస్ట్ చేయించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలకు వ్యతిరేకంగా క్యాతన్‌పల్లి ప్రజలు సంపూర్ణ బంద్ పాటించి నిరసన తెలిపినా ఈ ప్రభుత్వానికి బుద్ధి రాలేదు" అని విమర్శించారు. కొందరు పోలీసు అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. వారు తమ వైఖరి మార్చుకోకపోతే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అక్రమ కేసులో అరెస్ట్ చేసిన బాల్క సుమన్‌ను ప్రభుత్వం తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరపున ఆయన డిమాండ్ చేశారు.

## రాజ్యసభ బరిలో సింఘ్వీ, జస్టిస్ సుదర్శన్‌రెడ్డి?.. తెరపైకి పలువురి పేర్లు

### తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాలకు షెడ్యూల్ విడుదల
### మార్చి 16న పోలింగ్, అదే రోజు కౌంటింగ్
### అసెంబ్లీ బలం రీత్యా రెండు సీట్లూ కాంగ్రెస్‌కే ఖాయం
### అభ్యర్థులుగా సింఘ్వీ, జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పేర్ల పరిశీలన
### రేసులో పలువురు సీనియర్ నేతలు, ఆశావహులు



తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 16న పోలింగ్ నిర్వహించి, అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు ప్రకటించింది. కాంగ్రెస్ సభ్యుడు అభిషేక్ మను సింఘ్వీ, బీఆర్ఎస్ సభ్యుడు కేఆర్ సురేష్ రెడ్డిల పదవీకాలం ఏప్రిల్ 9తో ముగియనుండటంతో ఈ ఎన్నికలు అనివార్యమయ్యాయి. శాసనసభలో ప్రస్తుత బలాబలాల ప్రకారం ఈ రెండు స్థానాలనూ అధికార కాంగ్రెస్ పార్టీ సునాయాసంగా గెలుచుకోనుంది. 119 మంది సభ్యులున్న అసెంబ్లీలో కాంగ్రెస్ కూటమికి సుమారు 77 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉండటంతో రెండు సీట్ల గెలుపు లాంఛనప్రాయమేనని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం అభ్యర్థుల ఎంపికపై తీవ్ర కసరత్తు చేస్తోంది. కాంగ్రెస్ వర్గాల్లో జరుగుతున్న చర్చ ప్రకారం.. ఒక స్థానాన్ని మళ్ళీ అభిషేక్ మను సింఘ్వీకే కేటాయించే అవకాశాలున్నాయి. కేవలం ఏడాదిన్నర క్రితమే ఆయన రాజ్యసభకు ఎన్నికైనందున, ఆయనకు మరోసారి అవకాశం ఇవ్వాలని పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక రెండో స్థానం కోసం సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి పేరును సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించినట్లు సమాచారం. గతంలో విపక్షాల తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేసిన సుదర్శన్‌రెడ్డికి రాజ్యసభ సభ్యత్వం ఇచ్చి గౌరవించాలని కాంగ్రెస్ యోచిస్తోంది. ఈ రెండు పేర్లతో పాటు, సీనియర్ నేత వి. హనుమంతరావు, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, హర్కార వేణుగోపాల్ వంటి పలువురు ఆశావహులు కూడా తమ ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే, కాంగ్రెస్ పార్టీలో చివరి నిమిషంలో అనూహ్యమైన పేర్లు తెరపైకి రావడం సాధారణమేనని పార్టీ నేతలు గుర్తుచేస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ఫిబ్రవరి 26న విడుదల కానుండగా, నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ మార్చి 5. మార్చి 9 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. అవసరమైతే మార్చి 16న ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది.



## అన్నంలో పురుగులపై గురుకుల బాలికల ఆందోళన

పైగా తమనే బెదిరిస్తున్నారని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. భయాందోళనలకు గురిచేస్తున్న ప్రిన్సిపల్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల నిరసనకు విద్యార్థి సంఘాలు, పలువురు రాజకీయ నాయకులు మద్దతు తెలిపారు. రాస్తారోకో కారణంగా జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విద్యార్థులను శాంతింపజేశారు. తరువాత గ్రామస్తులు, విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలకు వెళ్లి వసతులను పరిశీలించారు. ఈ ఘటనపై ప్రిన్సిపల్ స్వర్ణరత్నం స్పందిస్తూ గత రెండు రోజులుగా బియ్యం నాణ్యత సరిగా లేకపోవడంతో అన్నం సరిగా ఉడకలేదని వివరించారు. ఇదిలా ఉండగా, పాఠశాలలో విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని కూడా విద్యార్థినులు ఆరోపించారు. తహసీల్దార్ కార్తీక్‌కుమార్ పాఠశాలకు నాణ్యమైన బియ్యం సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించి తరగతులకు వెళ్లారు. అధికారులు ప్రిన్సిపల్‌ను ఇతర ప్రాంతానికి బదిలీ చేసే విషయాన్ని కూడా పరిశీలిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మహ్మద్ అలీ, ఆర్ఐ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాతన్‌పల్లి అల్లర్ల కేసులో బాల్క సుమన్ అరెస్ట్

వైద్య పరీక్షల కోసం మంచిర్యాల జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. మంగళవారం జరిగిన మునిసిపల్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా ఎక్స్ అఫీషియో ఓటు వినియోగించుకునేందుకు వస్తున్న మంత్రి వివేక్, ఎంపీ వంశీ కాన్వాయ్‌పై బీఆర్ఎస్ నాయకులతో పాటు బాల్క సుమన్ దాడి చేశారనే ఆరోపణలపై ఈ కేసు నమోదైంది. ఈ ఘటనలో మంత్రి వాహనం అద్దాలు ధ్వంసం కావడంతో పాటు ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఎస్ఐ గంగారాం, కానిస్టేబుల్ నరేశ్, కాంగ్రెస్ నాయకులు వేర్వేరుగా ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం సుమన్‌ను కోర్టులో హాజరుపరచగా, మంచిర్యాల ఫస్ట్ క్లాస్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఆయనకు 14 రోజుల జ్యూడిషియల్ రిమాండ్ విధించారు. తదనంతరం ఆయనను ఆదిలాబాద్ జైలుకు తరలించారు. ఇదిలా ఉండగా, అరెస్ట్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళనలు చేపట్టారు. గురువారం మంచిర్యాల జిల్లా బంద్‌కు పార్టీ పిలుపునివ్వగా, శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టి 19 మందిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పట్టణంలో ఉద్రిక్తత కొనసాగింది. మరోవైపు, ఈ అరెస్ట్‌ను బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ముందస్తు నోటీసులు లేకుండా దళిత నాయకుడిని అరెస్ట్ చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్యకు నిదర్శనమని పార్టీ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు విమర్శించారు. ఎన్నికల ప్రక్రియలో మంత్రి వివేక్ జోక్యం చేసుకుని అధికారులపై ఒత్తిడి తెచ్చారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని ఆరోపించారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అధికారులు, పోలీసులు కాంగ్రెస్ నాయకులకు అనుకూలంగా పనిచేశారని వారు వ్యాఖ్యానించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును అవమానిస్తూ అభ్యర్థులను బెదిరించడం, అడ్డుకున్న వారిపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. ఎన్నికల అక్రమాలను ప్రశ్నించినందుకే బాల్క సుమన్‌పై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేశారని ఆరోపించారు. అలాగే ఆయనపై నమోదైన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## దామగుండం అటవీ భూముల బదలాయింపుపై పిల్ విచారణ

ఇప్పటివరకు సుమారు 9 లక్షల మొక్కలను నాటినట్లు, వాటిలో 93 శాతం వరకు జీవించి ఉన్నాయని కోర్టుకు తెలియజేశారు. దీనిపై స్పందించిన ధర్మాసనం, కేవలం అంకెలు చెప్పడం సరిపోదని, భూమి స్థాయి వాస్తవ పరిస్థితిని స్పష్టమైన గణాంకాలతో సమర్పించాలని సూచించింది. రాడార్ ప్రాజెక్ట్ కోసం సుమారు 2,900 ఎకరాల దామగుండం అటవీ భూములను కేంద్రానికి బదలాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ దామగుండం ఫారెస్ట్ ప్రొటెక్షన్ జేఏసీ 2020లో ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిల్‌పై జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం బుధవారం మరోసారి విచారణ చేపట్టింది. కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ నరసింహ శర్మ వాదనలు వినిపిస్తూ మొత్తం 11.74 లక్షల మొక్కలను నాటాల్సి ఉందని, రాష్ట్ర అటవీ శాఖ ఇప్పటికే 9 లక్షల మొక్కల నాటకం చేపట్టినట్లు తెలిపారు. ఈ వాదనలు పరిశీలించిన ధర్మాసనం ప్రాజెక్ట్‌కు సంబంధించిన చెట్ల తొలగింపు, మొక్కల నాటకం, వాటి నిల్వ శాతం తదితర అంశాలపై సమగ్ర నివేదికను సమర్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని స్పష్టమైన వివరాలు అవసరమని కోర్టు పేర్కొంది. తదుపరి విచారణను ఏప్రిల్ 2వ తేదీకి వాయిదా వేస్తూ, అప్పటికి పూర్తి సమాచారంతో అఫిడవిట్ దాఖలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించింది.

## భారత్-ఈయూ ఎఫ్‌టీఏతో సంబంధాలకు నూతన దిశ

పటిష్టం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై అభిప్రాయాలు పంచుకున్నామని పేర్కొన్నారు. వ్యాపారం, వాణిజ్యం, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, అంతరిక్షం, పర్యాటకం, రక్షణ, సాంకేతికత వంటి కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని విస్తరించేందుకు ఇరువైపులా ఆసక్తి వ్యక్తమైందని చెప్పారు. 2026 సంవత్సరాన్ని భారత్‌స్పెయిన్ భాగస్వామ్యానికి సాంస్కృతిక, పర్యాటక, కృత్రిమ మేధ సంవత్సరంగా గుర్తించనున్నట్లు కూడా మోదీ వెల్లడించారు. స్పెయిన్ విశ్వవిద్యాలయాల ప్రతినిధి బృందం భారత్‌కు రావడం ద్వైపాక్షిక విద్యా సంబంధాలకు దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎఫ్‌టీఏ అమలుతో స్పెయిన్‌తో పాటు యూరోప్ దేశాలతో ఆర్థిక భాగస్వామ్యం మరింత విస్తరించే అవకాశముందని స్పష్టం చేశారు. జనవరి 27న భారత్‌ఈయూ మధ్య కుదిరిన ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని ఇరుపక్షాలు అత్యంత కీలక ఒప్పందంగా అభివర్ణిస్తున్నాయి. ఈ ఒప్పందం వల్ల పెట్టుబడులు, వాణిజ్యం, సాంకేతిక రంగాల్లో కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయని, ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలు మరింత బలపడతాయని ప్రధాని తెలిపారు. స్పెయిన్ అధ్యక్షుడు సాంచెజ్ కూడా భారత్‌తో బలమైన భాగస్వామ్యాన్ని కొనసాగించాలనే ఆకాంక్షను వ్యక్తం చేస్తూ, ఏఐ ఇంపాక్ట్ సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు ప్రధానికి అభినందనలు తెలిపారు.

# జర్నలిస్టులు సామాజిక బాధ్యతతో పనిచేయాలి

## టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా మీడియా డైరీ ఆవిష్కరణ సభలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే): జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రంగారెడ్డి యూనిట్ పాత్ర ప్రశంసనియమని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు నాంపల్లి లోని మీడియా అకాడమీ కార్యాలయంలో టీయూడబ్ల్యూజే రూపొందించిన రంగారెడ్డి జిల్లా మీడియా డైరీని రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సలీమ్, సత్యనారాయణలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు 5 లక్షల ప్రమాద భీమా కల్పించటంతో పాటు, నియోజకవర్గాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించటం గొప్ప విషయం అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ లో మృతి చెందిన జర్నలిస్ట్ రాములు కుటుంబానికి అండగా యూనియన్ నిలబడటం మంచి పరిణామం అన్నారు.జిల్లాలో చనిపోయిన జర్నలిస్టుల జాబితా ఇవ్వాలని వారి కుటుంబాలకు అకాడమీ ద్వారా సహాయం అందిస్తాం అన్నారు. అదేవిదంగా మృతి చెందిన జర్నలిస్టల భార్యలకు 5 సంవత్సరాల వరకు 3 వేల రూపాయల పెన్షన్‌తో పాటు, 10 వ తరగతి లోపు చదివే పిల్లలకు ప్రతి నెల ఒక వేయి రూపాయలు ఇవ్వటం జరుగుతుందన్నారు.విలేకరులకు సమాజంలో ఎంతో గౌరవం ఉంటుందని, అది కాపాడుతూ సామాజిక బాధ్యతతో పనిచేయాలన్నారు.అదేవిదంగా జర్నలిస్టులు ఆరోగ్యాలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. జిల్లా సమగ్ర సమాచారంతో డైరీని రూపొందించిన రంగారెడ్డి జిల్లా శాఖను శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.మీడియా అకాడమీ ద్వారా రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులకు శిక్షణ కుడా ఇవ్వటం జరిగిందన్నారు.రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ మాట్లాడుతూ రాష్ట్రం లోనే కాకుండా దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక యూనియన్ టీయూడబ్ల్యూజే -ఐజేయూ మాత్రమే అని అన్నారు.రంగారెడ్డి జిల్లాలో విద్య, వైద్య పరంగా యూనియన్ చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు.నూతన డైరీ ఆవిష్కరణ సందర్బంగా జిల్లా జర్నలిస్ట్ లకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ షాబాద్ లో మృతి చెందిన జర్నలిస్ట్ రాములు కుటుంబానికి 8 లక్షల సహాయం అందించటం జరిగిందన్నారు. జిల్లా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం డి సలీమ్ పాషా మాట్లాడుతూ జిల్లా సమగ్ర సమాచారంతో రంగారెడ్డి జిల్లా మీడియా డైరీ 2026 ను రూపొందించటం జరిగిందన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ సహకారంతో జిల్లా జర్నలిస్టు లకు రెండు రోజుల శిక్షణా తరగతులు విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. అదేవిదంగా రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ సూచనల మేరకు జిల్లా జర్నలిస్టులకు పలు నియోజకవర్గాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించినట్లు, రానున్న రోజుల్లో మిగతా నియోజకవర్గాల్లో కూడా పూర్తి చేస్తామన్నారు.ఈ సందర్బంగా మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డీ లను శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు ప్రవీణ్, స్టాఫ్ రిపోర్టర్లు జంగయ్య, ఫణింద్ర, జిల్లా ఉపాధ్యక్షులు భీమయ్య, కార్యదర్శులు ఆంజనేయులు, సూర్యనారాయణ,రమేష్, జిల్లా కోశాధికారి శశిపాల్ రెడ్డి,శేరిలింగంపల్లి, రాజేంద్ర నగర్ నియోజకవర్గాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్, దామోదర్ రెడ్డి, ఎలాక్ట్రానిక్ మీడియా కోశాధికారి మధు,జిల్లా కార్యవర్గ సభ్యులు దర్శనం జంగయ్య, ఇలియాజ్,సీనియర్ రిపోర్టర్లు సుభాష్, శేఖర్,తిరుపతి రెడ్డి,శంకర్, రత్నం, యాసీన్,బస్వారాజ్, ఫరీద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## గుమ్మడిదలలో అభివృద్ధిని పరుగులు పెట్టించండి

### నూతన మున్సిపల్ పాలకవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు : ప్రతిపక్షంలో ఉన్నప్పటికిని ప్రజలు ఎంతో నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారని.. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గుమ్మడిదల మున్సిపాలిటీని అభివృద్ధిలో పరుగులు పెట్టించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నూతన పాలకవర్గానికి సూచించారు. బుధవారం గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులకు శాలువాలు కప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు.. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు సిఎస్ఆర్ నిధులు కేటాయించి అభివృద్ధిని పరుగులు పెట్టిద్దామని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. అతి త్వరలో గుమ్మడిదలలో పర్యటిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ మాసం సామరస్యం, శాంతికి ప్రతీక: ఆదిత్యరెడ్డి

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగా రూపొందించిన రంజాన్ క్యాలెండర్‌ను బుధవారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం త్యాగం సహనం దైవభక్తికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ముస్లింలు నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, ఐక్యతతో కూడిన ప్రార్థనల ద్వారా సమాజంలో శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు. దేశంలో అన్ని వర్గాల ప్రజల మధ్య స్నేహభావం పెరిగేలా ఈ పవిత్ర మాసం దోహదపడాలని పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా శాంతి, సద్భావనలు కొనసాగేందుకు ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సోదరులు,ూూ= యువసేన సభ్యులు, తదితరు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు : గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. ఇస్నాపూర్ మాజీ సర్పంచ్ బూరిగారి వెంకట్ రెడ్డి, పాశమైలారం సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డిల ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇస్నాపూర్ మాజీ సర్పంచ్ ఎల్లకొండ మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు మాజీ జెడ్పిటిసి గడీల శ్రీకాంత్ గౌడ్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, మేరాజ్ ఖాన్, శంకర్ రెడ్డి, దశరథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## అఖిలభారత ఐఎన్టియుసి అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి జన్మదినం

### ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించిన సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు కొల్కురి నరసింహారెడ్డి

పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్): బుధవారం నాడు పటాన్చెరు పారిశ్రామిక వాడలోని ఏషియన్ పెయింట్స్ పరిశ్రమ నుండి కార్మికులతో పెద్ద ఎత్తున సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు కొల్కురి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో అఖిలభారత ఐ ఎన్ టి సి అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి జన్మదిన సందర్భంగా హైదరాబాదు లో జరిగిన జన్మదిన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యామని అన్నారు వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వేలాది యూనియన్లు కోట్లాదిమంది కార్మికుల హక్కుల కొరకు రాజీలేని పోరాటం డా జీ సంజీవ రెడ్డి చేస్తున్నారని అన్నారు ముఖ్య అతిథులుగా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జాతీయ భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ఐ ఎన్ టి సి జాతీయ ఉపాధ్యక్షులు ఆర్ సి కుంతియా మాజీ రాజ్యసభ సభ్యులు శ్రీ హనుమంతరావు ఐఎన్ఎన్టిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యజిత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఆర్ది చంద్రశేఖర్ భాస్కర్ రెడ్డి శ్రీధర్ విజయ్ యాదవ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు డి గంగాధర్ రవి గౌడ్ తదితరులు మరియు ఏషియన్ పెయింట్స్ పరిశ్రమ నాయకులు చంద్రమౌళి బాలకృష్ణ మహేష్ భోజరాజు శ్రీనివాస్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముస్లిం సమాజానికి రంజాన్ శుభాకాంక్షలు : వద్దిరాజు రవిచంద్ర



పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా భారత్ రాష్ట్ర సమితి పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దివ్య ఖురాన్ అవతరించిన ఈ పవిత్ర మాసంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు ఉపావాస దీక్షలు, ప్రతిరోజూ ప్రార్థనలు, పేదలకు దానధర్మాలు చేస్తూ ఆధ్యాత్మిక చింతనతో నియమ నిష్ఠలతో ముందుకు సాగుతారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్ని ధర్మాలను సమదృష్టితో చూసి, ముస్లింల సంక్షేమం మరియు అభివృద్ధికి పలు పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారని ఎంపీ రవిచంద్ర వెల్లడించారు. మైనారిటీలకు ఉన్నత ప్రమాణాలతో ఉచిత ఇంగ్లీష్ మీడియం విద్య అందించేందుకు పెద్ద సంఖ్యలో మైనారిటీ గురుకులాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. షాదీ ముబారక్ పథకం ద్వారా పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు 1,01,116 ఆర్థిక సహాయం అందించారని, విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసం కోసం ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద ?20 లక్షల వరకు సహాయం, విమాన టికెట్ సౌకర్యం కల్పించారని వివరించారు. ఇమామ్‌లు, మౌజంలకు పారితోషికం అందించి గౌరవించినట్లు కూడా తెలిపారు. గత పదేళ్ల పాలనలో తెలంగాణలో మత సామరస్యం వర్ధిల్లిందని, మైనారిటీలు శాంతియుత వాతావరణంలో జీవించారని అన్నారు. రంజాన్ సందర్భంగా పేదలకు కొత్త దుస్తులు పంపిణీ, ప్రార్థనా స్థలాల మరమ్మత్తులకు నిధుల మంజూరు వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. అలాగే హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించే వారని గుర్తుచేశారు. మహ్మద్ ప్రవక్త బోధించిన ప్రేమ, శాంతి, సత్యం, దయ, కరుణ వంటి విలువలు నేటికీ మానవాళికి ఆచరణీయమని ఎంపీ రవిచంద్ర అన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తెలంగాణతో పాటు దేశ--విదేశాల్లో నివసిస్తున్న రాష్ట్రానికి చెందిన ముస్లిం సమాజానికి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీంకి పదవి మీద వ్యామోహం

### నీతి, నిజాయితీగా దమ్ము ఉంటే చేసిన రాజీనామాకు కట్టుబడి ఉండాలి.

### పల్లెర్ల సుధాకర్ మాదిగ MSF జాతీయ కార్యదర్శి



సికింద్రాబాద్ (వాయిస్ టుడే): ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం కి పదవి మీద వ్యామోహం లేకపోతే... నీతి, నిజాయితీగా దమ్ము ఉంటే చేసిన రాజీనామాకు కట్టుబడి ఉండాలి. మళ్ళీ మధ్యలో బేర సారాలు ఎందుకు, ఆర్ట్స్ కళాశాలలో నిజాయితీగా ఆడిట్ జరిపి తీరాలి..ఆడిట్ చేయడానికి అధికారులు వస్తే రాజీనామా చేయడం అనుమానాలకు తావిస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం ఆడిట్ అధికారులు. ఆర్ట్స్ కళాశాలలో జరిగిన అవకతవకలపై,అనుమానాలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించి వివరాలు వెల్లడించాలి. ఓయూ ఉన్నత అధికారులు వీసీ రిజిస్ట్రార్ తక్షణమే ప్రొఫెసర్ కాసిం రాజీనామాను ఆమోదించాలి.ప్రిన్సిపల్ రాజీనామా చేస్తే మీరు బ్రతిమాలినట్లు వివిధ పేపర్లలో వచ్చింది. ఓయూ అధికారులుగా ఖాసీం ని ఎందుకు బ్రతిమాలుతున్నారో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.



## శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం

యాదగిరిగుట్ట(యాదాద్రి జిల్లా) : వాయిస్ టుడే/ తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి... నేడు ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 28వ వరకు పదకొండు రోజుల పాటు జరగనున్నాయి...నేడు మొదటి రోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ విష్వక్సేనరాధన, స్వస్తివాచనం,రక్షబంధనం, పర్వాలతో పూజలు వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు. అర్చకులు.. ముందుగా ప్రధానాలయం గర్భాలయం లో స్వయంభూ నారసింహునికి పూజలు నిర్వహించి స్వామివారి అనుమతితో బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు... వేద మంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు... వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగే పదకొండు రోజుల పాటు భక్తులచే జరపబడే మొక్కుశాశ్వత, కళ్యాణాలు బ్రహ్మోత్సవాలు,సుదర్శన నారసింహ హోమం, జోడు సేవలు రద్దు చేశారు. ఆలయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నిత్యావసరాలు పంపిణి చేసిన కాంగ్రెస్ లీడర్ అబ్దుల్ మజీద్

జూబ్లీహిల్స్ 18 ఫిబ్రవరి (వాయిస్ టుడే): ఎల్లారెడ్డి గూడా.. సోమాజిగూడ డివిజన్ లోరంజాన్ మాసం నడుస్తున్న నేపథ్యంలో ఉపవాసం ఉన్నవారికి 500 వందల మంది నిరపేదలకు .. గ్రేటర్ హైదరాబద్ కాంగ్రెస్ కమిటీ మైనారిటి డిపార్ట్మెంట్.. వైస్ చెర్మన్ అబ్దుల్ మజీద్ ఆధ్వరంలో ముస్లిం ప్రజలకు అందజేశారు.. వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి నిరుపేదలకు నిత్యావసరాలు అందించడం జరుగుతుందన్నారు.



## షేక్ ముజాహిద్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన అట్టేపల్లి రామప్రభు

### మానవత్వాన్ని చాటుకున్న ఏ.ఆర్.పి టీమ్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే): మియాపూర్ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ కి చెందిన షేక్ ముజాహిద్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలిసిన అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. షేక్ ముజాహిద్ కుటుంబ ఆర్థిక పరిస్థితులను గమనించి అట్టేపల్లి రామప్రభు (ఏ.ఆర్.పీ) 15,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్ట సమయంలో తోడుగా నిలిచిన రామప్రభు కు ముజాహిద్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అట్టేపల్లి రామప్రభు తో రాజశేఖర్, బాబు గౌడ్, రవి, ఫిరోజ్, హనీఫ్, వాహిద్, సత్యనారాయణ, రాజు, వెంకటస్వామి, ఏపీఆర్ బృందం తదితరులు పాల్గొని మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## 23న ఓసీల మహా ధర్నాను విజయవంతం చేయాలి

**– ఓసీ సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య**

బషీర్ బాగ్ : ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే ): ఓసిల హక్కుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈనెల 23న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జాతీయ స్థాయి ఓసిల మహాధర్నాను విజయవంతం చేయాలని ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు పిలుపునిచ్చారు. మహా ధర్నా ఏర్పాట్ల గురించి సన్నాహక సమావేశం బుధవారం బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో ఓసి జేఏసీ రాష్ట్ర నాయకులతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అగ్రకులాలలోని పేద విద్యార్థినీ, విద్యార్థులు రైతులు, మహిళలకు విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో జరుగుతున్న అన్యాయాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తెచ్చే ఉద్దేశంతో రాజకీయాల కతీతంగా ఈ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పటిష్టంగా అమలు చేయాలని, ఓసి కులాల స్థితిగతుల అధ్యయనానికి జాతీయ స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్లను ఈ ధర్నా ద్వారా ప్రభుత్వం ముందు ఉంచనున్నట్టు తెలిపారు. ఈ ధర్నాకు పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు హాజరై సంఘీభావం ప్రకటిస్తారని తెలిపారు. ఓసిలకు ఓటు బ్యాంక్ రాజకీయాలతో అన్యాయం చేయవద్దని, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో శాస్త్రీయ పద్ధతిలో పారదర్శకంగా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జేఏసీ నేతలు చందుపట్ల నరసింహ రెడ్డి, నమశ్శివాయ, కటంగూరి బుచ్చి రాంరెడ్డి, నిట్టూరి సతీశ్ శర్మ పాల్గొన్నారు.



## ఇస్నాపూర్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ గాయత్రి పాండును ఘనంగా సన్మానించిన ముఖ్య నాయకులు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్ చెరు నియోజకవర్గ ఇస్నాపూర్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ గాయత్రి పాండు ఆధ్వర్యంలో తన వార్డు ఆవరణలో ఆవరణంలో నిర్వహించిన సన్మాన సభ కార్యక్రమానికి వార్డు ప్రజలు మహిళలు కాలనీవాసులు పెద్దలు తదితరులు పాల్గొని ముఖ్య నాయకులకు కౌన్సిలర్ బి పాండు ఘనంగా సన్మానించారు అనంతరం 23వ వార్డు ప్రజలను గుర్తించి నన్ను భారీ మెజారిటీతో గెలిపించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, మహేందర్ రెడ్డి, ప్రేమ్ కాంత్ ,మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా సన్మానించారు అనంతరం పార్టీ ముఖ్య నాయకులు వారికి ఘనంగా గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి మహేందర్ రెడ్డి నాగరాజు ప్రేమ్ కాంత్, సత్యానందం, సబాద శ్రీనివాస్, పద్మారావు శివరాములు వడ్ల కుమారు, గడ్డమీది,మరియు టిఆర్ఎస్, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు




## మూసాపేట్‌లో ఘనంగా మాదరి భాగ్యరెడ్డి వర్మ 87వ వర్ధంతి నిర్వహణ

**– గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్క నాగరాజు (ఏఐఏవైయస్)**

కూకట్‌పల్లి : ఫిబ్రవరి 18(వాయిస్ టుడే) ప్రముఖ సంఘసంస్కర్త మాదరి భాగ్యరెడ్డి వర్మ గారి 87వ వర్ధంతిని గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం (ఏఐఏవైయస్) అధ్యక్షులు కర్క నాగరాజు ఆధ్వర్యంలో మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్ వద్దనున్న బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ, అణిచివేత, అన్యాయం, సామాజిక అసమానతలు, వివక్షతలకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేసిన మహనీయ సామాజిక విప్లవకారుడు భాగ్యరెడ్డి వర్మ అని కొనియాడారు.

హైదరాబాద్ చదర్‌ఘాట్ ప్రాంతంలో 26 బాలికల పాఠశాలలు స్థాపించి పేద, బడుగు బలహీన వర్గాలకు విద్య అందించిన మహోన్నతుడు అని తెలిపారు. యువతలో చైతన్యం నింపేందుకు “జగన్ మిత్రమండలి” స్థాపించి దళితుల సమస్యలపై పోరాడారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా దళితుల సమస్యలపై చర్చించేందుకు జరిగిన రౌండ్టేబుల్ సమావేశానికి బి.ఆర్. అంబేద్కర్ పేరును ప్రతిపాదించిన గొప్ప నాయకుడు భాగ్యరెడ్డి వర్మ అని వక్తలు గుర్తుచేశారు. అందుకే ఆయనకు “హైదరాబాద్ అంబేద్కర్” అనే గుర్తింపు లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ అధ్యక్షులు కర్క నిఖిల్, రాష్ట్ర బిసి నాయకులు భాశెట్టి నర్సింగరావు, డాక్టర్ కర్క నర్సయ్య, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం కూకట్‌పల్లి నియోజకవర్గం అధ్యక్షులు కూతడి కృష్ణా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గురజాల రాజు, బీజేపీ నాయకులు శివరాజ్ యాదవ్, హెచ్.ఏ.ఎల్ యూనియన్ నాయకులు వడ్డే నాగార్జున, పోలేపల్లి శ్రీకాంత్, ఐసిడి కంటైనర్స్ యూనియన్ నాయకులు జగన్, డోలాక్ నర్సింగ్, గురజాల నాగరాజు, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు కర్క మహేష్, పాషా, మూలప్ప తదితరులు పాల్గొన్నారు.

## సుమన్‌పై అక్రమ కేసులు ఉపసంహరించాలి

**వద్దిరాజు రవిచంద్ర ఎంపీ**



హైదరాబాద్ (వాయిస్ టుడే): రాష్ట్రంలో పోలీసులు అధికార పార్టీకి కొమ్ముకాస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని భారత్ రాష్ట్ర సమితి పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎంపీ, ప్రభుత్వ మాజీ విప్ బాల్క సుమన్ పై పోలీసులు అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి తప్పిదాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్నందునే సుమన్‌పై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన పోలీసులు పాలకుల మెప్పు పొందేందుకు ఏకపక్షంగా వ్యవహరించడం శోచనీయమని విమర్శించారు. బెదిరింపులు, అదిరింపులు, వేధింపులు, దాడులు, అక్రమ కేసుల బనాయింపు, అరెస్టులకు బీఆర్ఎస్ శ్రేణులు భయపడబోవని ఆయన స్పష్టం చేశారు. సుమన్‌పై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకుని, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ను ఎంపీ వద్దిరాజు కోరారు.



## కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను పంపిణి చేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్ 18 ఫిబ్రవరి (వాయిస్ టుడే): యూసుఫ్ గూడ ముహమ్మద్ ఫంక్షన్ హాల్ లో యూసుఫ్ గూడ డివిజన్. ఎర్రగడ్డ డివిజన్ వెంగళరావునగర్ డివిజన్ లకులి సంబంధించిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి. షాది ముబారక్ 45 చెక్కులు.. 45 లక్షల 5 వేల రూపాయల విలువైన చెక్కులను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ లబ్ధిదారులకు అందజేశారు..బిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదలకు అండగా ఉంటూ మరెన్నో పథకాలు ప్రజలకు అందజేయడం జరుగుతుందన్నారు. మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లు ఆర్థిక భారం కాకుండా చేయాలనే గొప్ప ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ పథకాలను అమలు చేస్తోందన్నారు..జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాల లాభం పొందేలా నిరంతరం కృషి చేస్తమన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం సామాన్యుల సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తోంది అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అభివృద్ధి--సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ ముందుకు సాగుతాం అన్నారు..బిఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు.. ప్రజాప్రతినిధులు..ప్రభుత్వ అధికారులు. ఖైరతాబాద్ ఎంఆర్ఓ ప్రేమ్ కుమార్ .కార్యకర్తలు.. తదితరులు..పాల్గొన్నారు.

## సచివాలయ క్రెడిట్ సొసైటీ క్యాలెండర్-2026 ఆవిష్కరణ

**చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు చేతుల మీదుగా విడుదల**



హైదరాబాద్ (వాయిస్ టుడే): తెలంగాణ సచివాలయ ఉద్యోగుల కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ క్యాలెండర్–2026ను తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు రేండ్ల రాజేష్ మాట్లాడుతూ, సచివాలయ ఉద్యోగుల ఆర్థిక స్థిరత్వం మరియు సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే సొసైటీ లావాదేవీలు పెరిగినట్లు, సభ్యుల సంఖ్య కూడా గణనీయంగా వృద్ధి చెందినట్లు చెప్పారు.

చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు సొసైటీ పనితీరును అభినందిస్తూ, ఉద్యోగుల సంక్షేమానికి ఇలాంటి సహకార సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. పారదర్శకత, సమర్థవంతమైన నిర్వహణతో ముందుకు సాగాలని సూచించారు. క్యాలెండర్‌లో రాష్ట్ర ముఖ్య దినోత్సవాలు, ప్రభుత్వ పథకాల ముఖ్య సమాచారం, సొసైటీ సేవల వివరాలు మరియు సభ్యులకు ఉపయోగకరమైన సూచనలు పొందుపరచినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు టి. జయహరి గౌడ్, కోశాధికారి జి. ప్రశాంత్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ జి. అనురాధ, డైరెక్టర్లు ఆర్. శ్రీలక్ష్మి, కనుకుంట్ల స్వామి, ఎం. రవీంద్ర కుమార్, టి. రాజీవ్ చాంద్ తదితరులు పాల్గొన్నారు. సొసైటీ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సభ్యుల విశ్వాసంతో సొసైటీ మరింత బలోపేతం అవుతుందని ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

**కష్టపడి చదివితేనే రాణింపు శ్రీ చైతన్య డిన్ శ్రీపతి శ్రీవన రెడ్డి**

హైదరాబాద్: ఫిబ్రవరి 18;( వాయిస్ టూ డే): జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీ చైతన్య డి.డి. కాలనీ విద్యార్థులు విజయ డంకా మోగించారు. విద్యార్థులు కష్టపడి చదివితేనే రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఎగ్జిక్యూటివ్ డీన్ శ్రీపతి శ్రీవనరెడ్డి అన్నారు. జేఈఈ మెయిన్స్‌లో 99 పర్సంటైల్ సాధించిన శ్రీహర్షరెడ్డి, చరితరెడ్డి, వివేక్, విష్ణువర్ధన్ రెడ్డి తదితర 200 మంది అంబర్పేట శ్రీచైతన్య కళాశాల విద్యార్థులను శ్రీ చైతన్య అధ్యాపకులతో కలిసి ఆమె అభినందించారు. అంబర్పేట్ డి డి కాలనీ శ్రీ చైతన్య కాలేజీ ఆవరణంలో బాణాసంచ పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు.. ఆత్మవిశ్వాసంతో కృషి చేస్తే సాధించలేనిదంటూ లేదని తెలిపారు. ఏజీఎంలు సతీశ్ కుమార్, అంకిరెడ్డి, అసోసియేట్ డీన్ ఉదయ్ కిరణ్, మణికంఠ, ప్రిన్సిపాళ్లు సుజాత, రమారెడ్డి, మాధవి, సంతోశకుమార్, పరమేశ్, బాలరాజు, తిరుపతి, నర్సింగ్, భానుప్రకాష్, అరుణమాధురి, ఆశాలత పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లాలో జనసేన పార్టీలోకి 50 కుటుంబాల చేరిక




కూకట్ పల్లి : వాయిస్ టుడే (వాయిస్ టుడే): మేడ్చల్ నియోజకవర్గం, రంగారెడ్డి జిల్లా, కీసర మండలం పరిధిలోని న్యూ హనుమాన్ నగర్ కాలనీ (రోడ్ నెం.2) నుండి సుమారు 50 కుటుంబాలు ఈరోజు కూకట్‌పల్లి జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా జనసేన పార్టీ లో చేరారు. ఈ చేరిక కార్యక్రమం తెలంగాణ జనసేన పార్టీ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ చేతుల మీదుగా, బొర్రా వెంకట అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. సామాజిక సేవకురాలు బి. వనజ, జహంగీర్ , హరి ప్రసాద్ , శివ , రాజు, వంశీ , అభి, దినేష్ , వాసు, సత్య, తేజు, సాయి, భాగ్య, కుమారి, వాణి, జ్యోతి, వరప్రసాద్, కృష్ణ , డేవిడ్, నవీన్ తదితరులు పార్టీ కండువాలు కప్పుకుని అధికారికంగా జనసేనలో చేరారు. వారు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలపై విశ్వాసం వ్యక్తం చేస్తూ ప్రజా సేవలో భాగస్వాములవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు యడమ రాజేష్ , జిహెచ్ఎమ్ సి అడ్హాక్ కమిటీ సభ్యులు కొల్లా శంకర్ , వెంకటేశ్వరరావు , మహేష్ తదితరులు జనసైనికులు, వీర మహిళల ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.




# కరీంనగర్ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయం..!

### బాధ్యతతో పని చేస్తాం.. కార్పొరేషన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం.

### వారంలో ఒక రోజు డివిజన్‌లో పర్యటిస్తా.

### 66వ డివిజన్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో మేయర్ కోలగని శ్రీనివాస్ వ్యాఖ్యలు





కరీంనగర్, ఫిబ్రవరి 18(వాయిస్ టుడే): బిజెపిపై నమ్మకంతో కరీంనగర్ నగరపాలక సంస్థ బాధ్యతలను అప్పజెప్పిన పట్టణ ప్రజలందరికీ శిరస్సు వంచి నమస్కారాలు తెలియజేస్తున్నామని,ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతతో పనిచేస్తామని,డివిజన్ సమస్యల పరిష్కారం కోసం వారంలో ఒక రోజు డివిజన్ లో పర్యటిస్తనని, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను ఆదర్శ వంతంగా తీర్చిదిద్దుతామని మేయర్ కోలగని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ పట్టణం 66 డివిజన్లో 13.5 లక్షల నిధులతో చేపట్టిన రోడ్డు, డ్రైనేజీ పనులను డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్ వంగల పవన్ లతో కలిసి మేయర్ కోలగాని శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ కోలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్ ప్రజలు తమ మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు.నగర అభివృద్ధి కోసంకరీంనగర్ పట్టణ ప్రముఖులు,ప్రజల సూచనలు, అభిప్రాయాలను, సలహాలను పరిగణలోకి తీసుకొని ముందుకు కొనసాగుతామని తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో నగరాన్ని మరింత అభివృద్ధి చేసే ఆలోచనతో ఉన్నామని, గతం కంటే మెరుగైన స్థితిలో కరీంనగర్ పట్టణాన్ని అభివృద్ధి దిశలోకి తీసుకు వెళ్లడానికి శాయశక్తుల కృషి చేస్తామన్నారు. ప్రధానంగా నగరపాలక సంస్థలోని 66 డివిజన్లో మౌలిక వసతులకు పెద్దపీట వేస్తామని,ప్రజలకు రోడ్లు,డ్రైనేజీల సమస్యలకు విముక్తి కల్పించే లక్ష్యంతో సంకల్పంతో ఉన్నామన్నారు.కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రధాన దృష్టి సారించి, సాధ్యమైనంత వరకు సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. చెత్త సేకరణ, పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించేలా రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని ఏ డివిజన్ కు తాగునీటి కొరత రాకుండా చూస్తామన్నారు. నగరపాలక సంస్థలో ప్రజలకు అవసరమయ్యే పనులు త్వరితగతిన వేగంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు వంగల పవన్ ,గుగ్గిలపు రమేష్, సోమిడి వేణు ప్రసాద్,బండ రమణారెడ్డి, కె పీ చంద్ర, శ్రీనివాస్,తాటి ప్రభావతి, కన్న కృష్ణ, బిజెపి మీడియా కన్వీనర్ కటకంలోకేష్,నాయకులు వరాల జ్యోతి, సురేష్,కొంపల్లి రామన్, శ్రీనివాస్,లడ్డు ముందడ, తనకు సాయి కృష్ణ , కైలాస నవీన్ పాల్గొన్నారు.

## అత్తింటి ఆరళ్లు భరించలేక యువతి ఆత్మహత్య

### ప్రేమించి పెళ్లి చేసుకుని కట్నం కోసం వేదింపులు

### ఆసుపత్రిలోనూ తప్పని వేదింపులు



కరీంనగర్,ఫిబ్రవరి 18(వాయిస్ టుడే):అత్తింటి ఆరళ్లు తట్టుకోలేక వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్త, అత్తామామలు కట్నం కోసం చిత్రహింసలకు గురి చేసి చివరకు ఆమె బలవన్మరణం చేసుకునే పరిస్థితి తీసుకొచ్చారు.అనారోగ్యం పాలైన భర్తను ఆసుపత్రికి తీసుకొచ్చి చికిత్స అందిస్తున్నప్పుడు కూడా ఆమెను సూటిపోటి మాటలతో వేధింపులకు గురి చేశారు.వేదింపులు తట్టుకోలేకపోయిన ఆమె ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంది.కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం గొల్లపల్లికి చెందిన మమత (29)ని ఆమె బంధువైన తాండూరు మండలం చంద్రపల్లికి చెందిన కంబాల నరేష్ దాదాపు 14 నెలల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. గోదావరిఖనిలోని అడ్డగుంటపల్లిలో కొంతకాలం నివాసం ఉంటూ సింగరేణి వన్ ఇంక్లైన్ బావిలో ఉద్యోగం చేసేవాడు.ఇటీవలే వీరు గోదావరిఖనిలోని గంగానగర్ అద్దె ఇంటిలోకి మారారు.అయితే ప్రేమించి పెళ్లి చేసుకున్న నెలరోజులకు మమత భర్త నరేష్,అత్త చిన్నక్క,మామ భూమయ్య,ఆడపడుచు లింగంపల్లి కవితలు కట్నం కోసం వేదింపలకు గురి చేసేవారు.తనను శారీరకంగా, మానసికంగా వేదింపులకు గురి చేస్తున్నారని మమత ఫోన్ చేసి తెలపడంతో రెండు నెలల క్రితం మమత సోదరుడు మహేష్ ద్వారా రూ.లక్ష నగదు ఇచ్చి పంపించారు.ఆ తరువాత కూడా మమతను వేదింపులకు గురి చేస్తున్నారని చెప్పుకుని రోధించేది.ఈ నెల 16న మమత తన సోదరుడు మహేష్ కు ఫోన్ చేసి తనను అత్తింటి వారు చిత్ర హింసలకు గురి చేస్తున్నారని,చంపేసే ప్రమాదం ఉందని చెప్పడంతో తాను దూరంగా ఉన్నానని మరునాడు ఉదయం వస్తానని వివరించాడు. మరునాటి ఉదయం గోదావరిఖనిలోని గంగానగర్ ఇంటి యజమాని ఫోన్ చేసి నరేష్ మెట్ల వద్ద పడి ఉన్నాడని మమతకు ఫోన్ చేసి చెప్పడంతో వెంటనే వెళ్లిన మమత అత్తింటి వారికి భర్త నరేష్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తీసుకెళ్లాలని చెప్పగా కరీంనగర్ లోని మెడికోవర్ ఆసుపత్రికి తీసుకెళ్లిన మమత చికిత్స చేయిస్తోంది.మెడికోవర్ ఆసుపత్రికి మమత సోదరుడు మహేష్ కూడా చేరుకోగా అక్కడే ఉన్న మమత అత్తింటి వారు ఆమెను మానసికంగా వేదింపులకు గురి చేశారు.నీ కారణంగానే తమ కొడుకు పరిస్థితి ఇలా తయారైందంటూ సూటి పోటీ మాటలు అనడంతో తట్టుకోలేకపోయిన మమత వాష్ రూంకని చెప్పి వెళ్లింది.ఆ తరువాత మహేష్ మమతకు ఎన్ని సార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయకపోవడంతో ఆందోళన చెందాడు.మద్యాహ్నం 3.35 గంటల సమయంలో మమత సోదరుడు మహేష్ కు కాల్ చేసి అత్తింటి వారి వేదింపులు తట్టుకోలేకపోతున్నానని, తాను చనిపోతున్నానని చెప్తుండగానే ఆమె అరుపులు వినిపించాయి. వెంటనే మహేష్ డయల్ 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వగా పోలీసులు మమత లొకేషన్ ట్రేస్ చేశారు. ఆమె తీగలగుట్టపల్లిలోని హనుమాన్ నగర్ రైల్వే ట్రాక్ సమీపంలో ఉన్నట్టుగా గుర్తించారు.పోలీసులతో పాటు మహేష్ కూడా ఘటనా స్థలానికి చేరుకోగా మమత పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుని చనపోయింది. మృతదేహాన్ని కరీంనగర్ సివిల్ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు ప్రారంభించారు.ఘటనా స్థలాన్ని ప్రొబెషనరీ ఐపీఎస్ ఆఫీసర్ సోహం సునీల్,కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ పరిశీలించారు. మమత తండ్రి లింగంపల్లి పోషం ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త నరేష్ తో పాటు అత్తింటి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేశామని సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.



## పట్టాభిషేకం చేసిన ప్రజలకు పాలకుడిలా కాదు.. ఇంటి మనిషిలా ఉంటాను

### యువ నాయకుడు మొలుగు ప్రశాంత్ అలియాస్ దిలీప్

### ఇంటింటికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపిన నూతన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) 23వ వార్డు నుండి తను మరియు 24వ వార్డు నుండి తన చెల్లెలు మొలుగు ప్రణీత ఇరువురు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసినప్పటికీ పార్టీలకతీతంగా ఆదరించి గెలిపించిన వార్డు పెద్దలు,అక్క చెల్లెళ్ళను,అన్నదమ్ములను ప్రతి ఒక్కరికీ ఇంటికి అన్న చెల్లెళ్ళు ఇరువురు వెళ్ళి వారికి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జీవితం ప్రజలకు అంకితం అని, పదవికి కట్టుబడి కాకుండా ప్రజలకు కట్టుబడి పని చేస్తాను అని, నా ఊపిరి ఉన్నంత కాలం నేను ప్రజా సేవకుడి గానే ఉంటాను అని ప్రజలకు అభివాదం చేశారు. అలాగే వారు రెండు పర్యాయాలు గెలుపొందిన 12వ వార్డులో సైతం ప్రతి ఇంటికి వెళ్లి వారిని ఆదరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట 12వ వార్డు కౌన్సిలర్ చుంచు రమాదేవి మరియు టిఆర్ఎస్ నాయకులు యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బాల్యాన్ని చిదిమేస్తే చట్టం ఊరుకోదు

### మానకొండూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' కార్యక్రమం




మానకొండూర్, ఫిబ్రవరి 18(వాయిస్ టుడే):బాలల హక్కులకు భంగం కలిగిస్తే చట్టం తన ఉక్కుపాదాన్ని మోపుతుందని,పిల్లల రక్షణకు చట్టమే ఒక అజేయమైన కవచమని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్రతినిధులు స్పష్టం చేశారు. మానకొండూరులోని పీయంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' కార్యక్రమంలో భాగంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ బాల్య వివాహాలనే మహమ్మారి ఆడపిల్లల భవిష్యత్తును అంధకారం చేస్తోందనన్నారం. 2006 బాల్య వివాహ నిషేధ చట్టం ద్వారా ఇలాంటి అకృత్యాలకు అడ్డుకట్ట వేయాలని పిలుపునిచ్చారు. కేవలం వివాహాలే కాకుండా సమాజంలో బాలలపై జరుగుతున్న లైంగిక వేధింపులను అరికట్టే 'పోక్సో' చట్టంపై విద్యార్థులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.బాల కార్మిక వ్యవస్థ,మానవ అక్రమ రవాణా నిర్మూలనతో పాటు నేటి తరాన్ని పట్టిపీడిస్తున్న మాదక ద్రవ్యాల ముప్పు నుండి ఎలా బయటపడాలో సోదాహరణంగా వివరించారు.చట్టం అందరికీ సమానమని పేదరికంతో న్యాయానికి దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో న్యాయ సేవా అధికార సంస్థ అందిస్తున్న ఉచిత న్యాయ సహాయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని వారు కోరారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు,న్యాయవాదులు పెరుక రంగయ్య పటేల్,చిట్టి చంద్రప్రకాష్ రెడ్డి,ఏ.కిరణ్ కుమార్,ప్యానల్ అడ్వకేట్ లు యస్.వి.ఆర్.కృష్ణ,బలుసుల శాంతి కుమార్,తిరుమణి అశ్విని, జిల్లా కోర్టు సీనియర్ న్యాయవాది కొత్తకొండ శంకర్, న్యాయవాది దుంపేటిశ్రీనివాస్ తమ ప్రసంగాలతో విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ఉపాధ్యాయులు దీపారాణి, రమేష్,శ్రీనివాస్ మరియు విద్యార్థులు పాల్గొని సదస్సును విజయవంతం చేశారు.ఈ సదస్సులో విద్యార్థులు న్యాయపరమైన సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఈ సదస్సు విద్యార్థుల్లో సరికొత్త చైతన్యాన్ని నింపిందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.

## అప్పుల భాదతో వ్యక్తి ఆత్మహత్య

సైదాపూర్ ఫిబ్రరి18 (వాయిస్ టుడే): అప్పుల బాధ తట్టుకోలేక ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన బుధవారం సైదాపూర్ పోలీస్ స్టేషన్ లో చోటు చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాలప్రకారం ఆకునూర్ గ్రామానికి చెందిన బత్తుల రమేష్ S/o ఐలయ్య వయస్సు 45 సం.లు భీమదేవర పల్లి మండలం రత్నగిరి గ్రామానికి చెందిన వారు.గత 20 సంవత్సరాలుగా ఆకునూర్ గ్రామానికి వచ్చి కూలి పని చేసుకుంటూ జీవనం కొన సాగిస్తున్నారు. మృతుడికి ఒక కూతురు ఉంది. కూతురు పై చదువులకు వీరికి సొంత ఇళ్లు లేకపోవడంతో ఇల్లు అడుగు జాగ కోసం చేసిన అప్పులు తీర్చలేక దీంతో మనస్థాపానికి గురై మంగళవారం రాత్రి సమయంలో ఆకునూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు సమాచారం అందుకున్న పోలసులు ఘటనస్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు.సైదాపూర్ ఎస్సై కొప్పుల స్వాతి తెలిపారు.



## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్ పమేలా సత్పత్తి

కరీంనగర్,18(వాయిస్ టుడే):జిల్లా కేంద్రశీ కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాశీను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి రాజకీయ పార్టీ ప్రతినిధిలతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి మాట్లాడుతూఎన్నికల సంఘం మార్గనిర్ధేశాలమేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎంల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం గోదాశీ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు.ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సీసీ ఫుటేజ్ లగదుల పనితీరు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్,బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేనీ శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్,టిడిపి పార్టీ ప్రతినిధి ఎర్రవెళ్ళి రవీందర్ సిపిఎం పార్టీ ప్రతినిధి డి.నరేష్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.




## 50వ డివిజన్ ప్రజల రుణం తీర్చుకోలేనిది డివిజన్ సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తా

### కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు

కరీంనగర్, ఫిబ్రవరి 18(వాయిస్ టుడే):పట్టణంలోని 50 డివిజన్ ప్రజలు తనపై విశ్వాసం, నమ్మకంతో మున్సిపల్ ఎన్నికల్లో అందించిన విజయం జీవితంలో మర్చిపోలేనిదని, డివిజన్ ప్రజల రుణం తీర్చుకోలేనిదని డివిజన్ సమగ్రాభివృద్ధి కోసం కృషిచేసి ప్రజల రుణం తీర్చుకునే ప్రయత్నం చేస్తానని 50వ డివిజన్ కార్పొరేటర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు అన్నారు.ఎన్నికల్లో విజయాన్ని అందించిన 50వ డివిజన్ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ కార్పొరేటర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు పర్యటించారు.ఈ సందర్భంగా డివిజన్లోని పలు ప్రాంతాల్లో ప్రముఖులు బోయిన్పల్లి ప్రవీణ్ రావును అభినందించి సన్మానించారు.ఈ సందర్భంగా బోయిన్పల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ 50 డివిజన్ ప్రజలు ఎన్నికల్లో తనపై చూపిన ప్రేమ, అభిమానం స్పష్టంగా ఎన్నికల్లో కనిపించిందని,ప్రజలు ఆశీర్వదిస్తేనే కార్పొరేటర్ గా విజయం సాధించానని తెలిపారు.డివిజన్ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా డివిజన్ సమగ్రాభివృద్ధి కోసం శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు.



## రాబోయే పవిత్ర రమజాన్ మాసం సందర్భంగా నగరపాలక సంస్థ నుండి అవసరమైన ఏర్పాట్లు చేయండి

### మేయర్ కోలగని శ్రీనివాస్‌ను కోరిన బిజెపి మైనార్టీ మోర్చా నేతలు

కరీంనగర్,ఫిబ్రవరి 18(వాయిస్ టుడే):రాబోయే పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగరంలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరుతూ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్ కు బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ముజీబ్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొహమ్మద్ బషీరుద్దీన్,జిల్లా ప్రధాన కార్యదర్శి సమీయుల్లా అహ్మద్,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సిద్దిక్ లు వినతి పత్రం అందజేశారు.కరీంనగర్ లోని మస్జిద్ పరిసర ప్రాంతాలు,మైనారిటీ వార్డుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. రమజాన్ సందర్భంగా మస్జిద్‌ల వద్ద సరైన వీధి దీపాలు, పరిశుభ్రత,ఇఫ్తార్ అనంతరం చెత్త తొలగింపు,తగినంత నీటి సరఫరా, సేహరీ సమయాల్లో హోటళ్లను ఆలస్యంగా నిర్వహించేందుకు అనుమతి,తరావీహ్ నమాజ్ సమయంలో అవసరమైతే తాత్కాలిక రహదారి మూసివేతలు,భద్రతా ఏర్పాట్లు పెంపు మరియు దెబ్బతిన్న రహదారులు,డ్రైనేజ్ మరమ్మతులు చేయాలని కోరారు.పవిత్ర రమజాన్ మాసం శాంతియుత వాతావరణంలో జరగడానికి మున్సిపల్ యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రభుత్వంపైన జాగృతి పోరాటం చేస్తుంది

**జిల్లాలో జాగృతి బలోపేతానికి గ్రామ స్థాయినుండి నిర్మాణం చెపడుతాం.**

**గుంజపడుగు హరిప్రసాద్**



కరీంనగర్, ఫిబ్రవరి 18(వాయిస్ టుడే):జాగృతి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమావేశం జరిగింది.ఈ సమావేశానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లకవాత్ రూప్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు.ఈ సమావేశంలో రానున్న రోజుల్లో కరీంనగర్ జిల్లాలో జిల్లా ప్రజా పరిషత్,మండల పరిషత్ ఎన్నికలలో జాగృతి అనుసరించే విధానం మీద అదేవిధంగా కరీంనగర్ జిల్లాలో ఉన్న ప్రజా సమస్యల మీద ఉద్యమాలు నిర్వహించడం అలాగే సంస్థాగతంగా జాగృతి విస్తరణ జాగృతి కమిటీల నియామకాలు ఇలా అనేక విషయాల పైన చర్చించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు రూప్ సింగ్ మాట్లాడుతూ మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికలలో మూడు పార్టీలు ఏకమై పనిచేశాయి బయటకు వారు వేరు వేరు రాజకీయ పార్టీలు అయినప్పటికీ అధికారం పంచుకోవడంలో మూడు పార్టీలు ఒకే విధానంలో పని చేస్తున్నాయని వారు అన్నారు మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా జాగృతి అభ్యర్థులు మంచి ఫలితాలను సాధించారని వచ్చే జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలలో కూడ జాగృతి తన అభ్యర్థులు పోటీలో నిలుపుతుందాని జాగృతిని గ్రామ స్థాయి వరకు తీసుకుపోయే బాధ్యతలను ప్రతి నాయకులు బుజాన వేసుకొని ముందుకు పోవాలని జాగృతి నాయకులు వారు అన్నారు.జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతం కోసం జిల్లాలో అన్ని స్థాయిలలో కమిటీ నిర్మాణం చేయడం జరుగుతుందని అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చిన హామిలను నెరవేర్చేవరకు జాగృతి ప్రజలను కలుపుకుని ప్రజా ఉద్యమాలు చేపడుతుందని వారు అన్నారు కరీంనగర్ జిల్లాలో ఉన్న కాల్వల ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు చెప్పట్టాలి అదేవిధంగా మహిళలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తామని చెప్పిన 2500/- నగదు వెంటనే ఇవ్వాలి, వృద్ధులు, వికలాంగులు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం 4000/- పించన్ వెంటనే అమలు చెయ్యాలి,అదేవిధంగా మహిళలకు కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం కూడ ఇవ్వాలి విద్యార్థినిలకు స్కూటి బండి, అలాగే మహిళలకు కోటీశ్వరులను చేస్తామని ఇచ్చిన మాట కూడ నిలుపుకోవాలి లేనిపక్షంలో కరీంనగర్ జిల్లాలో జాగృతి ఆద్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని చెపడుతాం అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అక్కం శివరాణి, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, అధివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్,జిల్లా ముఖ్య నాయకులు రంగరవేణి లక్ష్మణ్,చండి శ్రీనివాస్, గాలిపెల్లి రత్నాకర్ చారి, సాయికృష్ణ,బుర్ర నాటారాజ్,కోరపల్లి నరేష్,కొత్తురి రఘు,సంగీత రెడ్డి, బండ అశోక్,సంతోష్ యాదవ్, రొంటాల రాజ్ కుమార్,జైపాల్ రెడ్డి, రోజా రెడ్డి, బశెట్టి కృష్ణవేణి,గర్శకుర్తి విద్యాసాగర్,పుసాల పవన్, మెంగని పవన్ కుమార్ పాల్గొన్నారు.



## కవ్వంపల్లితో కలిసి డైరీ ఆవిష్కరించిన భట్టి విక్రమార్క

మానకొండూర్,ఫిబ్రవరి 18(వాయిస్ టుడే):తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వెలువరించిన 2026 సంవత్సరపు డైరీ, క్యాలండర్ ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. హైదరాబాద్ లో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు వారు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,శాసన మండలి మాజీ సభ్యుడు దర్పెల్లి రాజేశ్వరరావు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసీం,తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హాజరయ్యారు.




## సంఘం (ఆర్ఎస్ఎస్)ఎవ్వరికీ వ్యతిరేకం కాదు

**ఆర్ఎస్ఎస్ అఖిల భారతీయ కార్యకారిణి సభ్యులు రామ్ మాధవ్ జి**

కరీంనగర్, ఫిబ్రవరి 18(వాయిస్ టుడే):సంఘం ఎవ్వరికీ వ్యతిరేకం కాదని, ప్రతి ఒక్కరూ దేశాన్ని ప్రేమించాలని,దేశ ఉన్నతి కోసం పని చేయాలని ఆర్ఎస్ఎస్ కోరుకుంటుందనిఅఖిల భారతీయ కార్యకారిణి సభ్యులు రామ్ మాధవ్ జి అన్నారు.సంఘ శతజయంతిలో కరీనగర్ పట్టణంలో ప్రతిష్టిత వ్యక్తుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ప్రధాన వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ సంఘాన్ని అర్థం చేసుకోవటం కష్టం,అపార్థం చేసుకోవటం సులువని అన్నారు.సంఘం కొత్త సిద్ధాంతాన్ని చెప్పటం లేదని ప్రాచీన కాలం నుండి వస్తున్న సాంస్కృతిక పరంపర నుండి వికసించిన అంశాలనే చెబుతుందని తెలిపారు. వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు, భగవద్గీత, రామాయణ, మహాభారతాల పరంపరలోని అంశాలే సంఘం చెప్తున్న సిద్ధాంతమని చెప్పారు.ఇదే ఆలోచనతో అరవింద ఘోష్, బాలగంగాధర తిలక్, మహాత్మా గాంధీ, అంబేద్కర్ లు కూడా పనిచేశారని చెప్పారు.డాక్టర్ హెడ్గేవార్ జీ అదే పరంపరలో సంఘ్ను స్థాపించారన్నారు.సంఘం వందేళ్ల ప్రయాణాన్ని నాలుగు దశలుగా చెప్పుకోవచ్చని మొదటి దశలో సంఘము అవరోధాన్ని,వ్యతిరేకతని ఎదుర్కొందని, రెండవ దశలో ప్రజల్లోకి వెళ్లి అనుకూల వాతావరణాన్ని నిర్మించుకుందని, మూడవ దశలో సామాజిక సమస్యల పరిష్కారానికి నడుం బిగించిందని, దీంతోనే వివిధ క్షేత్రాలు ప్రారంభమయ్యాయన్నారు.నాలుగవ దశలో దేశంలోని సామాన్య జన బాహుళ్యంలోకి సంఘం విస్తరించిందని సోదాహరణంగా చెప్పారు. సంఘం పని పూర్తి కాలేదని, భవిష్యత్ భారత నిర్మాణం కోసం పంచ పరివర్తన ను ముందు నిలిపిందని వివరించారు.ఈ సమావేశంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విభాగ్ సహసంఘచాలకులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి,జిల్లా సంఘచాలకులు నిరంజన చారి,జిల్లా సహసంఘచాలకులు ఎలగందుల సత్యనారాయణ పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు 30% వేతన పెంపుపై సియంకు కృతజ్ఞతలు

**పోపా రాష్ట్ర అధ్యక్షులు శమంతుల శ్రీనివాస్**



వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 18 : తెలంగాణ చేనేత కార్మికుల సహకార సంఘం( టెస్కో ) కీ వస్త్రోఉత్పతు లను సరఫరా చేసే సహకార సంఘాల్లో పనిచేసే చేనేత కార్మికుల వేతనాలను పెంచాలని చేనేత సొసైటీలు కార్మిక సంఘాలు కోరుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం దీనిపై అధికారులతో అధ్యయనం చేసి వారి న్యాయమైన కోరిక ను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం మంగళావారం నాడు 30% కార్మికుల వేతనాలు పెంచుతూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. పెంచిన వేతనాలను వెంటనే అమలు చేయాలని టెస్కో ఎండి నీ ఆదేశించింది. ఈ ప్రకటన పై పోపా ( పద్మశాలి అఫీషియల్స్ అండ్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ) రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కేబినెట్ మంత్రి వర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




## మెట్‌పల్లి మున్సిపల్ నూతన చైర్మన్‌నీ కార్మిక సంఘం నాయకులు సన్మానం

మెట్‌పల్లి వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి18 : నూతనంగా ఎన్నికైన మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ నీ మున్సిపల్ కార్మిక సంఘం సభ్యులు, అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించి పూల బొకే ఇవ్వడం జరిగింది. మూడవ వార్డు కౌన్సిలర్ బత్తుల నరేష్,13వ వార్డు కౌన్సిలర్,గుడి కందుల అజయ్ ను సన్మానించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ...నూతనంగా ఎన్నికైన చైర్మన్ మా కార్మికుల సమస్యలు ఏదైనా ఉంటే పరిష్కరించాలన్నారు. పట్టణ అభివృద్ధికి మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి కార్మికుల పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లంక శ్రీకాంత్ మధురమ్మ అనిల్,ఏఐటీయూసీ కార్యదర్శి ఎండి ఉస్మాన్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.




## పెన్షనర్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

**ఇందిరా పార్క్ ధర్నాలో టాప్రా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ డిమాండ్**

హుజురాబాద్ ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే): తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజు హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద పెన్షనర్ల సమస్యల సాధన కొరకు ధర్నా కార్యక్రమం నిర్వహించినారు. ఇట్టి ధర్నా కార్యక్రమములో పాల్గొన్న టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, ప్రధాన కార్యదర్శి గడ్డం అశోక్, గౌరవాధ్యక్షుడు కట్ట నాగభూషణాచారి మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక పెన్షనర్ల మరణానికి కారణమవుతున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఖండించినారు. మార్చ్ 2024 నుండి పదవీ విరమణ పొందిన చాలామంది పెన్షనర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇప్పటివరకు అందక ఆర్థిక భారముతో తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్యలు చేసుకోవడం పట్ల తమ ఆవేదనను వ్యక్తం చేసినారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దశలవారీగా కాకుండా పెన్షనర్లందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఏక మొత్తంగా ఒకేసారి చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు, లేనియెడల పెన్షనర్స్ అందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించేంతవరకు రాష్ట్ర శాఖ ఆదేశానుసారము తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. అదేవిధంగా జూలై 2023 నుండి నూతన పిఆర్సి ని వెంటనే అమలు చేస్తూ పెండింగ్ డిఏ లను విడుదల చేయాలని కోరుతూ నగదు రహిత వైద్య సౌకర్యాన్ని పెన్షనర్ల అందరికీ కార్పొరేట్ వైద్యశాలలో అందునట్లు వెంటనే ఉత్తర్వులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేసినారు. ఈ ధర్నా కార్యక్రమంలో టా ప్రా జిల్లా కోశాధికారి ఇరువంటి తిరుమలయ్య, హుజురాబాద్ శాఖ అధ్యక్షుడు భారత ప్రభాకర్, గాజర్ల బుచ్చిరాజం, చీకట్ల సమ్మయ్య, మండల వీరస్వామి, బొంగోని వెంకటయ్య, తాటిపాముల కనకయ్య, దొంత హరికిషన్, గౌరీశెట్టి సాంబయ్య , జమ్మికుంట శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గరిగ చంద్రయ్య, ఉమాదేవి, మేక మల్ల సుధాకర్, మారేపల్లి మొగిలయ్య, ముక్కా ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే నాయిని

**పశ్చిమ రోడ్ల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని వినతి..**

**సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి**



హనుమకొండ జిల్లా,వాయిస్ టుడే: నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి చర్యలు చేపట్టాలని కోరుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని బుధవారం హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న రహదారి పనులు,నూతన రోడ్ల నిర్మాణం,ప్రభుత్వ భవనాల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు మంత్రికి సమర్పించారు. నియోజకవర్గంలో పలు కాలనీలు మరియు ప్రధాన మార్గాలు దెబ్బతిన్న పరిస్థితిలో ఉన్నాయని..ప్రజలకు రాకపోకలు కష్టతరంగా మారుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి తగిన నిధులు విడుదల చేసి సహకరించాలని వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రతిపాదనలను శ్రద్ధగా పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల విషయాన్ని సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వినికిడి. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి,రోడ్లు మరియు భవనాల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ వికాస్ రాజ్ పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు









ఆదిలాబాద్,ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే):రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రాంలీలా మైదానంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్ర పటానికి పుష్పార్పణ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖులు సేవాలాల్ సేవలను గుర్తు చేశారు.భక్తి మార్గంలో సామాజిక చైతన్యాన్ని కల్పించారని అన్నారు.ఈ కార్యక్రమంలో అతిథులుగా బోత్ శాసనసభ్యులు అనిల్ జాదవ్,అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా,ఎస్పీ అఖిల్ మహాజన్,ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మట్, అడిషనల్ ఎస్పీ,లైవ్ బంజారా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ కుమార్, డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్, బోత్ మాజీ శాసనసభ్యులు రాథోడ్ బాబూరావు, మాజీ మంత్రి జోగు రామన్న,కాంగ్రెస్ పార్టీ బోత్ ఇంచార్జ్ ఆడే గజేందర్ ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్యాం నాయక్, మాజీ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్,ఉత్సవ సమితి అధ్యక్షులు భీమ్రావు రాథోడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గజానంద్ నాయక్,డి.ఎస్.పి రఘునాథ్ చౌహాన్,బంజారాసంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డి నాయక్, జేఏసీ మాజీ చైర్మన్ రాథోడ్ ఉత్తమ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్, ఉపాధ్యక్షులు సురేష్ ఆడే, జగన్ అడ్వకేట్,ఆడే వసంత్, రామారావు,కృష్ణ,డాక్టర్ నారాయణ,రమేష్ జాదవ్, రాథోడ్ దిలీప్,అనిల్ నాయక్, చోహన్ ప్రకాష్,హరిచంద్ మరియు జిల్లా బంజారా ప్రజలు హాజరయ్యారు.

# ప్రతి పదో తరగతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా కట్టుదిట్టమైన ప్రణాళిక అమలు చేయాలి

## పదో తరగతి విద్యార్థులందరిని సమీప ప్రభుత్వ జూనియర్ కళాశాలతో అనుసంధానం చేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 18: జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి పదో తరగతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంపు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాల పెంపు, పాఠశాలల్లో త్రాగునీటి, మరుగుదొడ్ల సౌకర్యాల మెరుగుదల తదితర అంశాలపై బుధవారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి అదనపు కలెక్టరు డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మితో కలిసి ఎంఈఓలు, ఏపీఎంలు, సంబంధిత శాఖల అధికారులతో జూమ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరపు ఫలితాల విశ్లేషణలో గణితం, సైన్స్, తెలుగు విషయాలలో విద్యార్థులు వెనుకబడినట్టు గమనించామని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రీ-ఫైనల్ పరీక్షల ఫలితాల ఆధారంగా చదువులో వెనుకబడిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు రెండు రోజుల్లో గుర్తించి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో మహిళా సమాఖ్య సభ్యులు కూడా విద్యార్థుల విజయంలో భాగస్వాములు కావాలని, అవసరమైతే వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు . సాయంత్రం నిర్వహించే స్టడీ అవర్స్‌ను వీఓఏ లు పర్యవేక్షించాలని సూచించారు. ఆకాంక్షిత విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రశ్నాపత్రాలు, పాఠ్యసామగ్రిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సిద్ధం చేసి అందించాలని తెలిపారు. బాలికలతో పోలిస్తే బాలుర ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉన్న నేపథ్యంలో వారి హాజరు శాతం పెంపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి పదో తరగతి విద్యార్థిని సమీప ప్రభుత్వ జూనియర్ కళాశాలతో అనుసంధానం చేయాలని, అందుబాటులో ఉన్న కోర్సులు, సౌకర్యాల వివరాలతో కరపత్రాలు పంపిణీ చేయాలని సూచించారు. పేద కుటుంబాల విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో చేరి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే ప్రవేశాలు పొందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

అలాగే జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని, మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకొని అవసరమైన మరమ్మత్తులు తక్షణమే పూర్తి చేయాలని అన్నారు . పదో తరగతి పరీక్షల ప్రారంభానికి ముందే అన్ని ఉన్నత పాఠశాలల్లో త్రాగునీటి సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన వివరాలను నివేదికల రూపంలో సమర్పించాలని ఆదేశించారు. బాలికల మరుగుదొడ్లు లేని పాఠశాలలు ఏవీ ఉండకూడదని స్పష్టం చేస్తూ త్రాగునీటి, మరుగుదొడ్ల మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 30 సంవత్స రాల లోపు పదో తరగతి, ఇంటర్, ఐటీఐ ఉత్తీర్ణుల వివరాలు, వారు ప్రస్తుతం నిర్వహిస్తున్న ఉపాధి/వృత్తి సమాచారంతో వీఓఏలు సమగ్ర నివేదిక రూపొందించి సమర్పించాలని సూచించారు. నిరుద్యోగ యువతను గుర్తించి వారికి నైపుణ్య శిక్షణ కల్పించి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, విద్యాశాఖ కోఆర్డినేటర్ సతీష్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వర్ధన్నపేట అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలి

## వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన చైర్మన్,వైస్ చైర్మన్

హనుమకొండ,వాయిస్ టుడే: వర్ధన్నపేట అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచిస్తూ తన సంపూర్ణ సహకారం అందిస్తానని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు హామీ ఇచ్చారు. వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన పాలకుర్తి సారంగపాణి,వైస్ చైర్మన్ నేతావత్ శిబారాణి రాజేందర్,కౌన్సిలర్లు బెజ్జం పాపరావు, నునావత్ కమిలి,మాలోతు దేవేందర్,తీరుపెల్లి వాణి మరియు ఇతర ముఖ్య నాయకులు బుధవారం హన్మకొండలోని సుబేదారి లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు చైర్మన్,వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లను శాలువాలతో సత్కరించి వారి విజయానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ లు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఏరియాలోని టెండాల్ (అండర్ గ్రౌండ్) పోస్టు కొరకు ప్రాక్టికల్ టెస్ట్ నిర్వహణ

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 18 : బుధవారంన కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని మైన్ నందు టెండాల్ (అండర్ గ్రౌండ్) పోస్టు కొరకు కొత్తగూడెం ఏరియా యాజమాన్యం వారు ప్రాక్టికల్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ టెండాల్ (అండర్ గ్రౌండ్) పోస్టు 05 వేకెన్సీ ఉండగా అర్హత కలిగిన అభ్యర్థులు 02 (ఇద్దరు) దరఖాస్తు చేసుకున్నారు, వారి దరఖాస్తులను పరిశీలించిన తదుపరి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఆదేశానుసారం బుధవారం టెండాల్ (అండర్ గ్రౌండ్) పోస్టుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పద్మావతి ఖని మైన్ నందు టెండాల్ (అండర్ గ్రౌండ్) టెస్టును కమిటీ సభ్యులచే నిర్వహించడం జరిగింది. పద్మావతి ఖని మైన్ మేనేజర్ ఎం.వి.ఎన్. శ్యామ్ ప్రసాద్ టెండాల్ (అండర్ గ్రౌండ్) ప్రాక్టికల్ టెస్ట్ నిర్వహణకు కావాల్సిన పరికరాలను, వసతులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ ఎస్ఓటు జిఎం జి.వి.కోటిరెడ్డి, కమిటీ సభ్యులు ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, ఎజిఎం (పర్సనల్) జీ.వి.మోహన్ రావు, ఎస్ ఈ (ఐఈడి) కే.ఆర్. నాగభూషణం తో పాటు ఎం.వి.ఎన్. శ్యామ్ ప్రసాద్ పర్సనల్ డిపార్ట్మెంట్ సంబంధిత సిబ్బంది డి కిషోర్ కుమార్ టెండాల్ (అండర్ గ్రౌండ్) పోస్ట్ కొరకు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత పేదల కంటి వెలుగు

## నేడు ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి 15వ వార్షికోత్సవం

## 15 ఏళ్లలో 28వేల ఉచిత కంటి ఆపరేషన్లు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 18: రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో ఇబ్బంది పడవద్దు అనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఎల్. వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, నవభారత్ నేత్ర వైద్య కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి వెలుగుగా నిలిచింది పాల్వంచలో నవభారత్ సహకారంతో నవ నగర్ లో 2011 ఫిబ్రవరి 19న ఈ సంస్థను నెలకొల్పారు అప్పటినుంచి ఇప్పటివరకు ఈ సంస్థ ఆధ్వర్యంలో 5.40 లక్షల మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా 56వేల మందికి పైగా శాస్త్ర చికిత్సలు నిర్వహించారు వారిలో 27,728 మందికి ఉచితంగా శాస్త్ర చికిత్స చేసి మానవత్వాన్ని చాటుకున్నారు అనునిత్యం 215 మందికి పైగా జిల్లా నుంచి కాకుండా పొరుగు జిల్లాల నుంచి కంటి వ్యాధి గ్రహస్తులు ఈ ఆస్పత్రికి వచ్చి కంటి పరీక్షలు నిర్వహించు కుంటున్నారు ఆర్థిక స్తోమత లేకుండా నిరుపేదలైన వారికి పైసా ఖర్చు లేకుండా ఉచితంగా కంటి పరీక్షలు చేసి వారికి చూపు ప్రసాదించడం వీరి లక్ష్యం. ఆస్పత్రిలో అధునాతనమైన సుమారు కోటి విలువగల ఎక్యూమెంట్ తో కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ వంటి నగరాలతో సమానంగా కంటి పరీక్షలో నిర్వహించి శాస్త్ర చికిత్సలు చేయడంతో విశేష ఆదరణ పొందింది. సంపన్నుల నుంచి సామాన్యుల వరకు ఇక్కడే కంటి వైద్య చికిత్స పొందుతున్నారు. ఈ కేంద్రానికి అనుసంధానంగా జిల్లా వ్యాప్తంగా 10 సబ్ సెంటర్లను ( సుజాత నగర్, జూలూరుపాడు, తల్లాడ , కల్లూరు, టేకులపల్లి, ఎల్లందు, చంద్రుగుండ, మణుగూరు, ఆశ్వాపురం, ఒ చర్ల) ఏర్పాటు చేసి మారుమూల గ్రామాలకు సైతం సేవలను విస్తృత పరుస్తున్నారు.

### నిరుపేదలకు ఉచిత వైద్యం

దేవిచందర్ రావు అడ్మినిస్ట్రేటివ్ అధికారి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎల్ వి ప్రసాద్ వైద్యశాల నిర్మించడం ఇక్కడ ఉన్న ప్రజలకు ఒక వరం లాంటిది. కంటి చూపు తగ్గి రుగ్మలతో ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు ఎల్.వి . ప్రసాద్ కంటి ఆసుపత్రి ద్వారా నిర్వహిస్తున్నామని వారికి సైతం కార్పొరేట్ స్థాయిలో తక్కువ ఖర్చుతో అన్ని రకాల కంటి పరీక్షలు అందజేస్తున్నామన్నారు.



# సాగర్ సందర్శించిన శ్రీలంక మీడియా ప్రతినిధులు

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే) : అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను బుధవారం శ్రీలంక దేశపు మీడియా ప్రతినిధులు సందర్శించారు. వారం రోజులుగా హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న 29 మంది శ్రీలంక మీడియా ప్రతినిధుల బృందం నాగార్జునసాగర్ ను చేరుకున్న సందర్భంలో సాగర్ సిఐ శ్రీను నాయక్, ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డిలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీరు తెలంగాణ టూరిజం లాంచీలో నాగార్జునకొండ పురావస్తు ఐలాండ్ మ్యూజియాన్ని సందర్శించారు. నాగార్జున కొండపై ఉన్న మూడవ శతాబ్దం నాటి పునర్నిర్మిత సింహాళ విహారాన్ని( శ్రీలంక) సందర్శించి 1800 సంవత్సరాల క్రితమే భారతదేశానికి శ్రీలంకకి ఉన్న అనుబంధం గురించి తెలుసుకొని ఆనందం వ్యక్తం చేస్తూ సింహాళ విహారం లోని బుద్ధ విగ్రహం వద్ద ఫోటోలు దిగారు. అనంతరం వీరు బుద్ధవనం సందర్శించి బుద్ధుని పాదాల వద్ద వందనం సమర్పించిన అనంతరం బుద్ధ చరితవనం, బుద్ధ వనములో శ్రీలంక దేశపు అవుకున బుద్ధ విగ్రహాన్ని సందర్శించారు. మహాస్తూపంలోని సమావేశ మందిరంలో బుద్ధ వనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించారు. అనంతరం మహా స్తూపం ధ్యాన మందిరంలో బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర లు వీరిచే ధ్యానం చేయించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునకొండ, నాగార్జునసాగర్ డ్యాం, బుద్ధవనం విశేషాలను వివరించారు. వీరితోపాటు స్థానిక ఎస్ ఐ ముత్తయ్య మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.





# మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రాయికల్( వాయిస్ టుడే) : రాయికల్ మండల తాట్లవాయి ధావన్ పల్లి గ్రామాలలో ఒక్కొక్క గ్రామానికి పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతు.. మాదీ మొదటి నుండి కాంగ్రెస్ కుటుంబం... గత ప్రభుత్వం లో చేసిన పనులకు సైతం మాజీ సర్పంచుల కు బకాయిలు ఇప్పించడం జరిగింది. గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నూతన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు రేవంత్ రెడ్డి సర్కార్ అమలు చేస్తుంది. మహిళలు ఆత్మ గౌరవంగా ఉండాలని మహిళా సంఘాల భవనాలకు ప్రభుత్వం ప్రాధాన్యం కల్పించింది. నిరుపేదలకు సొంతింటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేయడం జరిగింది. అందరికీ ఉచిత వ్యవసాయ కరెంట్ అందిస్తున్న కాంగ్రెస్ నేడు 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇండ్ల కు అందిస్తుంది. గ్రామాల్లో పంటల సాగు పెరిగింది. ప్రభుత్వమే అన్ని చేయలేదు. శివారు గ్రామాల రైతులు ఓ సైతం కాలువలో ,పూడిక ను తొలగించుకోవాలి అప్పుడు చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందుతుంది. రైతులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉంది. సన్న వడ్ల కి బోనస్ విడుదల చేసింది. మహిళలను కోటీశ్వరు లను చేయడం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు మాలవత్ ప్రసాద్,ఆకుల మల్లేశం, ఉప సర్పంచ్‌లు బనావత్ రవి,మరుపక నారాయణ, ఎమ్మార్వో నాగార్జున ఎంపీ ఓ సుష్మా మాజీ జడ్పీటీసీ అశ్వినీ మాజీ ఎంపీపీ లవుడ్యా సంధ్యారాణి సురేందర్ నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రావు కోల శ్రీనివాస్ మాజీ పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవి వైస్ చైర్మన్ సౌజన్య శ్రీదర్ రెడ్డి , సాగరిక శ్రీనివాస్,రాజు,రవి,శ్రీనివాస్,రాజీ రెడ్డి, ముఖీద్,మహిళా సంఘం సభ్యులు,ప్రజలు,యూత్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు పట్టణంలో అంబరాన్నంటిన కాంగ్రెస్ సంబరాలు

## భారీ ర్యాలీతో విజయోత్సాహం



తొర్రూరు, ఫిబ్రవరి 18 వాయిస్ టుడే : తొర్రూరు పట్టణంలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకున్న సందర్భంగా బుధవారం మధ్యాహ్నం తొర్రూరు డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో విజయోత్సవ సంబరాలు నిర్వహించాయి. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా జరిగిన విజయోత్సవ ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ జెండాలు ఊపుతూ నినాదాలతో సంబరాలు జరుపుకున్నారు.

ఈ ర్యాలీని కాంగ్రెస్ పార్టీ , కాంగ్రెస్ మిత్ర పక్షం సీపీఐ అనుబంధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన పట్టణమంతా రాజకీయ ఉత్సాహాన్ని రేకెత్తించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తొరూర్ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసం గెలుపుగా మారిందని, ఇది ప్రజాస్వామ్య విజయమని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాల్లో వేగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల ఆశలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు.

టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ విజయం కార్యకర్తల అంకితభావం, నాయకత్వం, ప్రజా ,దైవ మద్దతు వల్లే సాధ్యమైందని అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని నాయకులకు సూచిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. ర్యాలీ అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలను అభినందించి, పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం మీద ఈ విజయోత్సవ కార్యక్రమం తొరూర్ పట్టణంలో రాజకీయ ఉత్సాహాన్ని రెట్టింపు చేసి, కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.



## అధికారుల నిర్లక్ష్యంతో వ్యవసాయ పొలాలకు నీటి సరఫరా బంద్

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా ఫిబ్రవరి 18 : జడ్చర్ల /నవాబు పేట్ మండలం పరిధిలో ఉన్న కేశవరావుపల్లి గ్రామం పులిని చెరువులోని వెనక ఉన్న పంట పొలాలు రైతులు ఓరి నాటగా నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యంతో సర్వే నంబర్ 486, 498, రైతు డప్పు బాలకిష్టయ్య మణికొండ రైతుల పొలాలు నీరు లేక ఎండిపోతున్నాయని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నాకెందుకులే అని వెనకముందు అవుతూ రైతుల పంటల పొలాలను నష్టం చేస్తున్న నీటిపారుదల అధికారులు తక్షణమే రైతులు సాగు పొలాలకు మీరు సరఫరా చేయాలని డప్పు బాలకృష్ణయ్య విజ్ఞప్తి చేస్తున్నారు.

## మహిళా మెడలో నుంచి బంగారం అపహరణ

చేవెళ్ల...ఫిబ్రవరి 18(వాయిస్ టుడే)శంకర్ పల్లి పట్టణ శివారులో ఒంటరిగా ఉన్న జంట మెడలో నుండి బంగారు ఆభరణాలు అపహరించిన ఘటన శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం 5గం ఓపెన్ లేఔట్ లో శ్రీకాంత్ గౌడ్ మరియు అతని స్నేహితురాలు కలిసి ఇస్నాపూర్ నుంచి వికారాబాద్ వెళ్తున్న క్రమంలో శంకర్ పల్లి పట్టణ శివారులోని ఓడిఎఫ్ రోడ్ లో గల ఓపెన్ లేఅవుట్ లో మూత్ర విసర్జన కోసం ఆగి ఉండగా అంతలోనే నలుగురు దుండగులు నంబర్ ప్లేట్ లేని రెండు ద్విచక్ర వాహనాలపై ముఖానికి మాస్కులు కట్టుకొని వచ్చి వీరి దగ్గర కత్తులు చూపించు బెదిరించి మూడు తులాల బంగారు ఆభరణం లాక్కొని వెళ్ళారు.ఇట్టి సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కేసు యొక్క దర్యాప్తుని ప్రత్యేకంగా చేవెళ్ల ఏసిపి కిషన్ గారు పర్యవేక్షిస్తున్నారు.



## కేసీఆర్ పాలనే తెలంగాణాకు శ్రీరామరక్ష

**సర్వారం గ్రామంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు**

**గ్రామ ప్రజల మధ్య కేక్ కట్ చేసిన మాజీ సర్పంచ్ కర్నాటి నాగిరెడ్డి**

హుజూర్ నగర్ ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే ప్రతినిధి): కేసీఆర్ పాలనే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని పదేళ్ళ బీఆర్ఎస్ ప్రభుత్వంలో దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ, నేడు రెండేళ్ళ కాంగ్రెస్ పాలనలో అదోగతి పాలైందని మాజీ సర్పంచ్ కర్నాటి నాగిరెడ్డి అన్నారు సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో.. తెలంగాణ జాతిపిత, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా మాజీ సర్పంచ్ కర్నాటి నాగిరెడ్డి ఆధ్వర్యంలో సర్వారం బస్టాండు సెంటర్లో బీఆర్ఎస్ నాయకులతో కలసి భారీ కేక్ కట్ చేసిన తరవాత ఆయన మాట్లాడుతూ,తెలంగాణ ప్రజలకు, రైతులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి దేశానికి తెలంగాణాను నంబర్ వన్ గా చేసిన ఘతన కెసిఆర్ దని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని ప్రజలు మళ్ళీ కెసిఆర్ ని కోరుకుంటున్నారని అన్నారు,తెలంగాణ ప్రజల గుండెచప్పుడు కేసీఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు యువకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా పార్వతీ సంగమేశ్వరుల విమాన రథోత్సవం



వాయిస్ టుడే ఝరాసంగం : సంగారెడ్డి జిల్లాలోని.ఝరాసంగం.కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం. రాత్రి స్వామి వారి విమాన రథోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను విమాన రథంలో ప్రతిష్టించి ఆలయం నుంచి బసవేశ్వర మందిరం వరకు ఊరేగించారు. రంగురంగుల పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించిన రథాన్ని భక్తులు పోటీపడి లాగారు. ఉత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## జడ్చర్లలో ప్లాస్టిక్ పరిశుభ్రత నిర్మూలనపై అవగాహన సదస్సు




మహబూబ్నగర్ జిల్లా ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే) : (జడ్చర్ల )పాలమూరు విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల జడ్చర్ల మరియు సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల, మహబూబ్ నగర్ జాతీయ సేవా పథకం యూనిట్స్ సంయుక్తంగా సామూహిక ప్లాస్టిక్ ఏరివేత కార్యక్రమాన్ని జడ్చర్ల బస్టాండ్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డా. సంజయ్, అసిస్టెంట్ రీజినల్ డైరెక్టర్, హైదరాబాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ యువజన శాఖ ఆధ్వర్యంలో దేశం నలుమూలలా ఇలాంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలుపుతూ ఇది అందరికీ అవసరమైన కార్యక్రమము అని పేర్కొన్నారు . ఇందులో యూత్ పాల్గొనడం వల్ల భవిష్యత్ తరాలను స్వచ్ఛమైన దేశాన్ని అందించిన వాళ్ళం అవుతామని తెలిపారు. ముఖ్యంగా బస్టాండ్ పరిసరాలను వాలంటీర్లు స్వచ్ఛందంగా పాల్గొని ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను సేకరించడం జరిగింది మరియు ప్రయాణి కులకు పరిశుభ్రత పైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాలమూరు విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ డా. ప్రవీణ, జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి . సుకన్య, వైస్ ప్రిన్సిపాల్ డా. నర్మద, ప్రోగ్రాం ఆఫీసర్లు శ్రీనివాసులు, డా. సదాశివయ్య, వేణు, పుష్పలత మరియు 150 మంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మక్తల్ ఆతిథ్యం

**ఈనెల 20 నుంచి నాలుగు రోజులపాటు సీఎం కప్ పోటీలు..**

**క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వంలో ఏర్పాట్లు..**

**33 జిల్లాల నుంచి బరిలో దిగనున్న 66 జట్లు...**

**మక్తల్ మున్సిపల్ ఛైర్ పర్సన్ వాకిటి మానస హన్మంతు..**



మక్తల్ ఫిబ్రవరి18 వాయిస్ టుడే ప్రతినిధి: సీఎం కప్ నిర్మాణంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గారి నేతృత్వంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మక్తల్ పట్టణం ఈనెల 20 నుంచి 23 వరకు నాలుగు రోజుల పాటు ఆతిథ్యం ఇవ్వనందని మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం మక్తల్ మినీ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం విలేకరుల సమావేశంలో వార్డు కౌన్సిలర్లతో కలిసి మాట్లాడుతూ.. క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారి సొంత నియోజకవర్గం మక్తల్ పట్టణంలో తొలిసారిగా రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు సీఎం కప్ లో భాగంగా ఏర్పాటు చేశారని, 33 జిల్లాల నుంచి మహిళల్లో పురుషుల విభాగంలో 66 జట్లు కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. సుమారు 1500 మంది పైగా క్రీడాకారులు, కోచ్ లు, సహాయక సిబ్బంది, పీఈటీలు, ప్రముఖులు పాల్గొంటారని... ఈ సందర్భంగా క్రీడా పోటీలకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వంలో రాష్ట్రస్థాయిలో క్రీడారంగంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని, క్రీడలలో తెలంగాణ నుంచి లింక్స్ స్థాయికి చేరుకునే విధంగా కోచింగ్ తో పాటు ఇతర అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో క్రీడాకారులకు కొదువ లేదని, వారికి సరైన నైపుణ్యం ప్రోత్సాహం కల్పిస్తే అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతారని, ఆదిశగా మంత్రి వాకిటి శ్రీహరి చొరవ చూపుతున్నారని తెలిపారు. మక్తల్ పట్టణంలో సైతం దాదాపు 40 కోట్లకు పైగా నిధులతో మినీ స్టేడియం చేపడుతున్నారని,మక్తల్ ను సరికొత్త క్రీడా హబ్ గా తీర్చిదిద్దేందుకు మంత్రి వాకిటి శ్రీహరి చర్యలు చేపడుతున్నారని అన్నారు. సీఎం కప్ విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు సరిత గోవిందరావు, కలాల్ శ్రీవిద్య నిరంజన్ గౌడ్, రహీం పటేల్, ఆల్కారి పావని, జుట్ల అనిత , మహేష్ కుమార్, మార్కెట్ డైరెక్టర్లు శ్రీనివాస్, ఫయాజ్, అంజి, జిల్లా క్రీడా యువజనశాఖ అధికారి వెంకటేష్ శెట్టి, పీఈటీలు విష్ణువర్ధన్ రెడ్డి, రవికుమార్, నరేష్ కుమార్, మౌలాలి, రాఘవేందర్, భీమ్ రెడ్డి, రాజేశ్వరి, పరంజ్యోతి, రూప, మీనా కుమారి, సౌమ్య, రేణుక, స్వరూప స్థానిక నాయకులు నీలప్ప ముదిరాజ్, వాకిటి శ్యామ్, కల్లూరి గోవర్ధన్ , వాకిటి భీమేష్, అస్మద్దీన్, తదితరులు పాల్గొన్నారు.




## విద్యే విజయం వైపు తొలి అడుగు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి!

**– ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**

సుల్తానాబాద్ ఫిబ్రవరి–18 : సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో బుధవారం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులకు ఇంటర్మీడియట్ కీలక మైన దశ లకు, స్టూడెంట్స్ భవిష్యత్తుపై సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులు, యువత దుర అలవాట్లకు లోను కాకుండా క్రమశిక్షణతో మెలిగి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. తద్వారా తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని సూచించారు. తాను ఈ కాలేజీ పూర్వ విద్యార్థిగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి కాలేజీకి అభివృద్ధికి పాటుపడుతున్నట్టు తెలిపారు. హై స్కూల్ కు పక్కా భవనం నిర్మిస్తున్నట్టు, త్వరలోనే పనులు పూర్తవుతాయని తెలిపారు. సుల్తానాబాద్ లోని మహాత్మ జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కాలేజీకి సొంత భవనం నిర్మాణం కోసం నాలుగు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని,పదిహేను కోట్ల నిధులను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ప్రభుత్వ కాలేజీల్లో చదువులు చదివిన ఫ్యాకల్టీ ఉందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం పథకం అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కోరనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, ప్రిన్సిపాల్, డిఐఈఓ, కౌన్సిలర్ లు వైస్ చైర్మన్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, చింతల రాజు, గాదాసు మంజుల రవీందర్, గరిగే శోభారాణి శ్రీనివాస్, తొర్రికొండ ప్రభాకర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, పన్నాల రాములు, ప్రకాష్ రావు పెద్దన్న, అమిరి శెట్టి రాజలింగం, దుగ్యాల సంతోష్ రావు,అమిరి శెట్టి తిరుపతి, ఉపాధ్యాయులు కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**– టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ కుడుతాడి బాపురావు**



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 19 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కో కన్వీనర్ కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు. బుధవారం సిద్దిపేట జిల్లా కార్యవర్గ సమావేశం ఆ జిల్లా అధ్యక్షుడు సత్తు మహిపాల్ అధ్యక్షతన హుస్నాబాద్ పట్టణంలోని ఫెడరేషన్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన బాపురావు మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా..జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదన్నారు. మెజారిటీ జర్నలిస్టుల జీవన పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఒరిగిందేమి లేదన్నారు. ఆర్ఎన్ఐ ఉన్న పత్రికలలో పని చేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇవ్వాలని, పాత జీవో ప్రకారంగా అక్రిడిటేషన్ కార్డులు అందంచాలన్నారు. హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. అనంతరం ఫెడరేషన్ లో నూతనంగా చేరిన సభ్యులకు రాష్ట్ర కో కన్వీనర్ బాపురావు సభ్యత్వాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సత్తు మహిపాల్ రెడ్డి, మహమ్మద్ ఖుద్రత్ అలీ, జాతీయ కౌన్సిల్ సభ్యులు వరియోగుల మురళీధర్ స్వామి, డివిజన్ అధ్యక్షుడు గుర్రపు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి జన వేణి శ్రీనివాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిరాయింపుదారులు జోక్యంతో మున్సిపల్ పీఠాం కోల్పోయాం

## నూతన పాలక మండలి మాజీ మంత్రి జీవన్ రెడ్డి సూచన



రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని స్థానిక శివాజీ చౌరస్తాలో మహిపాల్ రెడ్డి నివాస ప్రాంగణంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రింట్ మీడియా ప్రతి నిధులతో సమావేశం నిర్వహించారు. ఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాయికల్ పట్టణంలోని కాంగ్రేసు పార్టీ ఫిరాయింపు దారుల జోక్యంతో రాయికల్ పురపాలక సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ద్వార సరియైన పోటీ ఇవ్వలేక పోయాం కానీ రాయికల్ పట్టణ ఓటర్లు తీర్పు అభినందనీయం అని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ద్వార ఎనిమిది కౌన్సిలర్ స్థానాలకు పోటీ చేయగా ఒకరే గెలిచారని పోటీలో ఉన్న గత పాలక మండలి ఛైర్పర్సన్ వైస్ చైర్మన్ కూడ ఓడిపోయారని, గత పాలక మండలి కి వ్యతిరేకంగా ఓటర్లు తీర్పు ఇచ్చారని ఇకనైనా ఫిరాయింపు దారులు గ్రహించాలని అన్నారు. రాయికల్ పట్టణంలో వివిధ జోన్ సమస్యలతో నూతన నిర్మాణాలకు అనుమతి పొందడమే సమస్య గా మారింది అని దీంతో నిర్మాణాలు చేసి అనుమతి పొందడం నిర్మాణ దారులకు అధిక భారంగా మారుతుంది అని జోన్ వలన ప్రజలకు ఇబ్బందులు రాకుండ చూడాలని అన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలి, ప్రభుత్వ ఆసుపత్రికి వద్ద ఆసుపత్రి కి చెందిన భూమి కూడ కబ్జా చేస్తున్నారని తప్పుడు ఆధారాలతో ఆక్రమణ చేయుటకు ప్రయత్నం చేస్తున్నారని గత పాలక మండలి ప్రభుత్వ భూముల గూర్చి పట్టించుకోలేదని మీరు అట్టి భూమిని కాపాడితే భవిష్యత్ లో ప్రభుత్వ దవాఖానా ను వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి గా విస్తరణ చేసే అవకాశం ఉంటుంది అని రాయికల్ పట్టణంలో సి పి సి సురక్షిత నీటి సప్లయ్ పథకాన్ని గత బి ఆర్ ఎస్ నాయకులు పట్టించుకోకుంటే మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఐదు కోట్ల రూపాయల నిధులతో తెచ్చి పనులు ప్రారంభించడం జరిగిందని వచ్చే వేసవి కాలంలో అ నీరు వినియోగించుకోవచ్చు , ప్రజలు గత పాలకులకు వ్యతిరేకంగా తీర్పు ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీ కి అంది వచ్చే అవకాశాన్ని కోల్పోయాం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ళ రమేష్, బాపురపు నర్సయ్య, ఎద్దండి భూమారెడ్డి, బత్తిని చిన్న భూమయ్య, కొమ్ము ఆది రెడ్డి,రాంపతి రెడ్డి, కొయ్యడి మహిపాల్ రెడ్డి,మహమ్మద్ మూస్తాక్ అహ్మద్ (మున్ను,) కడకుంట్ల నరేష్, ఏలేటి జలంధర్ రెడ్డి, బొమ్మెన తిరుపతి,పొన్నం శ్రీకాంత్, కాశవేనీ రాజేష్, బొద్దుల శివకుమార్, బాపురపు రాజీవ్, కటుకం సాయి మామిడాల రమేష్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ సి, ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా,వాయిస్ టుడే: జిల్లాలో పదో తరగతి,ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్,పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లు,నిర్వహణ అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పరీక్షా సమయానికి ముందే విద్యార్థులు పరీక్షా కేంద్రాల్లో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని..అందుకు విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని,అవసరమైన చోట్ల ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 52 సెంటర్లలో మొదటి సంవత్సరం విద్యార్థులు 18,590 మంది పరీక్షలు రాయడం జరుగుతుందని, అదేవిధంగా 20వేల 4వందల మంది విద్యార్థులు రెండవ సంవత్సరం పరీక్షలు రాయడం జరుగుతుందని పేర్కొన్నారు. అందుకుగాను పరీక్షా కేంద్రాలలో శానిటేషన్, త్రాగునీరు, తదితర సదుపాయాలు కల్పించడంతోపాటు ప్రతి సెంటర్లో రెండు నుంచి మూడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి సెల్ ఫోన్లు అనుమతించబడవని, అంతేకాకుండా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతరం ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణలో పరీక్షలు సజావుగా సాగేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పరీక్ష సమయానికి ముందు కస్టోడియన్ అధికారులు పోలీసు వారి సహకారంతో పరీక్షా కేంద్రాలకు ప్రశ్న పత్రాలు పంపడం జరుగుతుందని అన్నారు. మార్చి 14 నుండి నిర్వహించే ఎస్.ఎస్.సి వార్షిక పరీక్షలకు జిల్లాలో 64 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు జరిగిందని 12వేల 079 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాలు మౌలిక వసతులు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



# బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరిన యువత

## కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే అరూరి
## బిగ్ టీవీ చైర్మన్‌కు అరూరి రమేష్ పరామర్శ..

కాజీపేట,వాయిస్ టుడే: వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు బుధవారం మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరారు. గ్రేటర్ వరంగల్ 64వ డివిజన్ పరిధిలోని మడికొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు దువ్వ శ్రీకాంత్,నవీన్ ఆధ్వర్యంలో మడికొండకు చెందిన బిజెపి జోనల్ ప్రధాన కార్యదర్శి కుక్కల రాకేష్,జోనల్ ఉపాధ్యక్షులు పండుగ రాజ్ కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీకి చెందిన వస్కుల కిషన్,పత్రి జేమ్స్,పులి కిరణ్,దార నితిన్,రాహుల్,రాజ్ కుమార్ మరియు సుమారు 50 మందికి పైగా యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా అరూరి రమేష్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు తిరిగి బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పాలన కోసం ఎదురుచూస్తున్నారని..రానున్న రోజుల్లో రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లికొండ వినోద్,కుమార్,బాబు తదితరులు పాల్గొన్నారు.

**బిగ్ టీవీ చైర్మన్‌కు అరూరి పరామర్శ..**

బిగ్ టీవీ న్యూస్ ఛానల్ చైర్మన్ వెన్నం విజయ్ రెడ్డి, శ్రీకాంత్ (కాంట్రాక్టర్) రెడ్డి తండ్రి వెన్నం రాఘవేందర్ రెడ్డి ఇటీవల మరణించగా బుధవారం వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మహబూబాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ వారిని ఓదార్చారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం

## ఇండ్లకు ముగ్గుపోసే కార్యక్రమంలో ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు



హనుమకొండ,వాయిస్ టుడే: అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని..అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం పరిధిలోని ఇల్లంద గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆబర్ల కనకమ్మ-వెంకటయ్య,పుల్లా భాగ్యలక్ష్మి- సుధాకర్,మంద ఎల్లెంద్రా-భాస్కర్ ఇండ్లకు ముగ్గుపోసే కార్యక్రమంలో ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. నిర్ణీత కాల వ్యవధిలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోలేని వారి కోసం ఒక కంపెనీ తో మాట్లాడాను అని..ఇండ్లు మంజూరైన ప్రతి ఒకరు ఇండ్లు కట్టుకొని సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు సూచనలు చేశారు. పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తిచేశారు. లబ్ధిదారులకు విడుదలవారీగా 5లక్షల రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని ఇందుకు అవసరమైన ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని,ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని,పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 66 డివిజన్ కార్పొరేటర్‌కు సన్మానం

ఇటీవల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 66 వ డివిజన్ కార్పొరేట్ భారీ విజయాన్ని సొంతం చేసుకున్న వంగల పవన్ కుమార్ ను డివిజన్ సభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వంగల పవన్ మాట్లాడుతూ నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరూ మహాశయులకు సర్వదా రుణపడి ఉంటాను అన్నారు. అదేవిధంగా డివిజన్ లో ఏ సమస్య లు వచ్చినా తన దృష్టి కి తీసుకవస్తే వెంటనే శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సభ్యులు అహ్మద్ హమీద్, కట్ట శ్రీనివాస్, కొత్త ప్రకాశ్, గొట్టిముక్కల లక్మన్, గంగన్న, కొత్త శ్రీనివాస్, కట్ట వెంకట్ చారి, కన్నోజు రమేశ్, జి శ్రీనివాస్, హమీద్ సాహిల్,రవి పాల్గొన్నారు.



## కల్లూరు పురపాలికను ఆదర్శంగా తీర్చిదిద్దండి: తుమ్మల

సత్తుపల్లి: నూతనంగా ఏర్పడిన కల్లూరు పురపాలికను ఆదర్శంగా తీర్చిదిద్దాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి కల్లూరు పుర నూతన పాలకవర్గం సభ్యులు సత్తుపల్లిలో సీనియర్ నాయకుడు చల్లగుళ్ల నరసింహారావు నివాసంలో మంత్రి తుమ్మలను మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. పుర ఛైర్మన్ ధారావత్ మోహన్, వైస్ ఛైర్‌పర్సన్ శీలం కోటేశ్వరి, కౌన్సిలర్లను ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శాలువాలతో సత్కరించి అభినందించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. గతంలో కల్లూరు మండలానికి కనీస సౌకర్యాలు, సదుపాయాలు లేకపోతే తాను మంత్రిగా ఉన్నప్పుడు రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, చెక్‌డ్యాములు వంటి అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తుచేశారు. కల్లూరు పురపాలిక అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఏఎంసీ ఛైర్‌పర్సన్ భాగం నీరజ, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు పసుమర్తి చందర్‌రావు, కొత్తూరు ప్రభాకర్‌రావు, వినుకొండ కృష్ణ పాల్గొన్నారు.




## నిద్రమత్తు.. అతివేగం.. గాలిలో నిండు ప్రాణం

### భారత చైతన్య యువజన పార్టీ జిల్లా అధ్యక్షుడి దుర్మరణం

కొల్చారం, మెదక్: నిద్రమత్తు, అతివేగం కారణంగా ఓ వ్యక్తి ప్రాణాలు గాలిలో కలవగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన బుధవారం తెల్లవారుజామున మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై అహ్మద్ మోహియుద్దీన్ తెలిపిన వివరాలు.. మెదక్‌లోని న్యూమార్కెట్‌కు చెందిన వనపర్తి రోహిత్‌కుమార్(47) స్థానికంగా వస్త్ర వ్యాపారం నిర్వహిస్తున్నారు. భారత చైతన్య యువజన పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీచేశారు. పార్టీ ఆధ్వర్యంలో బీసీ సింహగర్జన సభను ఈ నెల 22న విజయవాడలో ఏర్పాటు చేశారు. ఈ విషయమై చర్చించేందుకు ఆయన కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డికి చెందిన పెద్దకొల్ల విజయ్‌తో కలిసి 16వ తేదీ సాయంత్రం కారులో అక్కడికి బయల్దేరి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో పటాన్‌చెరు, నర్సాపూర్‌లో పలువురిని దింపి మెదక్‌కు వస్తున్నారు. ఈ క్రమంలోనే బుధవారం తెల్లవారుజామున 5 గంటలకు కారు జైన్‌మందిరం సమీపం వద్దకు చేరుకోగానే రహదారి పక్కన ఉన్న కల్వర్టు కడీలకు ఢీకొట్టి అదుపుతప్పి కుడివైపు ఉన్న రాగిచెట్టుకు వేగంగా ఢీకొట్టింది. దీంతో వాహనం నడుపుతున్న రోహిత్‌కుమార్ తలకు బలమైన గాయమై మెదడు బయటకు రావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కారులో ఉన్న విజయ్‌కు గాయాలయ్యాయి. నిద్రమత్తు కారణంగా కారు అదుపుతప్పి రహదారి కుడివైపునకు దూసుకెళ్లినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఘటన సమయంలో కారు వేగంగా ఉండడంతో ప్రమాద తీవ్రత పెరిగింది. రోహిత్ సీటు బెల్టు ధరించకపోవడంతో డ్రైవింగ్ సీట్లో నుంచి ఎగిరిపడి నేరుగా డ్యాష్‌బోర్డుకు తల తగిలి ఎడమవైపు పడి ప్రాణాలు విడిచాడు.

### ఇరవై నిమిషాల్లో వస్తానని చెప్పి...



విజయవాడకు వెళ్లిన రోహిత్‌కుమార్ అక్కడే బీటెక్ చదువుతున్న రెండో కూతురు వాసవిని కలిసి మెదక్‌కు బయల్దేరారు. కౌడిపల్లి వద్దకు రాగానే మరో 20 నిమిషాల్లో ఇంటికి వస్తానని కుటుంబసభ్యులకు ఫోన్ చేసి చెప్పారు. అంతలోనే రోడ్డుప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయనకు భార్య సంధ్య, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. మృతదేహాన్ని చూసి 'ఒక్కసారి లేవు నాన్న' అంటూ కూతుళ్లు వెక్కివెక్కి ఏడ్చారు. మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు, పద్మాదేవేందర్‌రెడ్డిలు మృతదేహం వద్ద నివాళి అర్పించారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**